# రామనామంతో మారుమోగిన భద్రాద్రి



-నేత్రానంద పర్వంగా రామయ్య కళ్యాణం

-అధిక సంఖ్యలో వీక్షించిన భక్తజనం



16వ పేజీలో...

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

బుధవారం 17, జనవరి 2024 16 పేజీలు



2 లో..

# అవమానం

మరిచారా ... విస్మరించారా ..?

నేటికి దక్షిణ అయోధ్యకు అందని అయోధ్య ఆహ్వానం

రాజకీయ నాయకుల పిలుపుకే పరిమితమవుతున్న ఆహ్వాన కమిటీ

భద్రాచలం, ప్రభాతవార్త : ప్రపంచం మొత్తానికి ఆధ్యాత్మికను చాటి చెప్పే విధంగా శ్రీరాముని జన్మస్థలమైన అయోధ్యలో నిర్మిస్తున్న రామమందిరంలో ప్రాణప్రతిష్ట ఈ నెల 22వ తారీఖున నిర్వహిస్తున్నారు. ఇంతటి గొప్ప మహాకార్యంలో పాలుపంచుకోవడానికి ప్రపంచ నలుమూలల నుండి అనేకమంది దేశ అధ్యక్షులు, ప్రధాన వ్యక్తులతో పాటు మన దేశ నలుమూలల నుండి వేదపండితులు, రాజకీయ ఉద్దండులు, ప్రజాప్రతినిధులు, ప్రముఖ దేవాలయాలకు ఆహ్వానం పలకడానికి ఆహ్వాన కమిటీని కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసింది. శ్రీసీతారామ చంద్రస్వామి వారిని ప్రాణ ప్రతిష్ట కొరకు దేశ నలుమూలల నుండి వివిధ పుణ్యనదుల వద్ద సేకరించిన పవిత్ర జలాలను, మట్టిని సేకరించి ఇప్పటికే అయోధ్యకు చేర్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయితే ఇప్పటి వరకు భారతదేశ వ్యాప్తంగా దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన శ్రీభద్రాచల సీతారామ చంద్రస్వామివారి దేవస్థానంనంకు ఆహ్వానం అందకపోవడంపై రామ భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇది ముమ్మాటికి భద్రాద్రి రాముల వారికి అవమానమే అని, రామాలయాన్ని ఆహ్వాన కమిటీ మరిచారా .. లేక విస్మరించారా అని రామభక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



2 లో..

# అభివృద్ధి పనుల పూర్తికి చర్యలు చేపట్టాలి

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క

ఖమ్మం, జనవరి 16, ప్రభాతవార్త

అభివృద్ధి పనుల పూర్తికి చర్యలు చేపట్టాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. మంగళవారం మధిరలోని క్యాంపు కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో మధిర నియోజకవర్గ అభివృద్ధి పనుల పురోగతిపై, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తో కలిసి ఉప ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నియోజకవర్గంలో వివిధ శాఖలచే పురోగతిలో ఉన్న పనుల పూర్తికి చర్యలు వేగం చేయాలన్నారు. మధిర మునిసిపల్ పరిధిలో టెండర్ ప్రక్రియ పూర్తయి, పురోగతిలో ఉన్న పనుల పూర్తిపై దృష్టి పెట్టాలన్నారు. వీధి వ్యాపారుల సమస్యలు పరిష్కరించాలని, ట్రాఫిక్ లేకుండా వుండే రహదారిపై వారికి వ్యాపారం చేసుకునేలా అవకాశం కల్పించాలన్నారు.

ట్యాంక్ బండ్ పై రోడ్డు వెడల్పుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. అంబారిపేట చెరువులో గణేష్ నిమజ్జనానికి బదులు ప్రత్యామ్నాయ చెరువును



2 లో..

# తమ్మినేని ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరం

గుండె, కిడ్నీ, ఊపిరితిత్తుల సమస్యతో బాధపడుతున్న సీపీఎం రాష్ట్ర కార్యదర్శి

హైదరాబాద్ ఏఐజీ ఆస్పత్రిలో చికిత్స

ఖమ్మం రూరల్, ప్రభాతవార్త

సీపీఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు వైద్యులు విడుదల చేసిన హెల్త్ బులిటెన్‌లో పేర్కొన్నారు. మంగళవారం చాతిలో నొప్పి రావడంతో కుటుంబ సభ్యులు ఖమ్మంలోని ఓ ప్రయివేట్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. లంగ్స్ ఇన్‌ఫెక్షన్ పెరిగి, గుండె వద్దకు నీరు చేరినట్లు సమాచారం. హార్ట్ బీట్ రేట్ కూడా తగ్గడంతో హుటాహుటిన మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలించారు. గచ్చిబౌలి ఏఐజి ఆసుపత్రిలో



8వ పేజీలో...

# కేంద్ర ప్రభుత్వ పథకాలపై విస్తృత ప్రచారం

- కేంద్ర మంత్రి బి.యల్.వర్మ

# ఈ ధాన్యం ఏ ఖాతాలోకి ?

కొందరు మిల్లర్లు నేరుగా రైతుల నుంచి కొనుగోళ్ళు

“రబి” సిఎంఆర్ భర్తీకోసమని అనుమానాలు

ఎంసి కి పన్ను కడుతున్నారా

“బి-రిజిస్టర్” సంగతేంటి

విచ్చలవిడిగా రేషన్ బియ్యం రీసైక్లింగ్

అంతులేని అక్రమాలు



8 లో..

# అవమానం..

**(మొదటి పేజీ తరువాయి..)**

మంగళవారం కేంద్రమంత్రి బీ.ఎల్.వర్మ వస్తున్నారని, దక్షిణ అయోధ్యకు ఆహ్వాన పత్రిక శ్రీసీతారామచంద్రస్వామి వారికి అందజేస్తారని దేవస్థాన అధికారులు ఎదురుచూశారు. కానీ కేంద్ర మంత్రి తన పర్యటనలో భాగంగా భద్రాచలంకు విచ్చేసి అనంతరం స్వామి వారి దర్శనం చేసుకుని శ్రీసీతారామచంద్రస్వామి వారి ముత్యాల తలంబ్రాలను తీసుకుని అయోధ్యకు వెళ్ళారు. దీనితో దేవస్థానం అధికారులు ఇక దక్షిణ అయోధ్య అయిన అయోధ్య రాముల వారికి ఆహ్వానం లేనట్లేనని, ఇంతటి అవమానకరం ఎప్పుడు చూడలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం.

**-ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకుల పిలుపుకే పరిమితమవుతున్న ఆహ్వాన**



**కమిటీ**

ఈ నెల 22వ తారీఖున అత్యంత అద్భుతంగా నిర్వహించతలపెట్టిన రాముని ప్రాణ ప్రతిష్ట, అయోధ్య రామాలయం ప్రారంభోత్సవానికి దేశ నలుమూలల నుండి ప్రజాప్రతినిధులకు, సినీ ప్రముఖులకు, రాజకీయ నాయకులకు, ఇప్పటికే ఆహ్వాన కమిటీ ఆహ్వానాలు అందజేశాయి. హిందువులు ఆరాధ్య దైవంగా కొలిచే భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంనకు నేటి వరకు ఆహ్వానం అందకపోవడంపై రామభక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇది ముమ్మాటికి అపచారమని, నిర్లక్ష్య ధోరణి అని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా దైవ కార్యక్రమాన్ని నిర్వహించేటప్పుడు దైవాన్ని దృష్టిలో ఉంచుకుని, ప్రధాన ఆలయాలకు ఆహ్వానం పంపించాలని ఆహ్వాన కమిటీను రామభక్తులు కోరుతున్నారు.

# అభివృద్ధి పనుల పూర్తికి చర్యలు చేపట్టాలి

**(మొదటి పేజీ తరువాయి..)**

గుర్తించాలన్నారు. వేసవిలో త్రాగునీటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని అన్నారు. రోడ్లు, భవనాల శాఖచే చేపట్టాల్సిన నూతన పనులు, బిటి రోడ్ల అభివృద్ధి పై ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. విద్యార్థులు లేక మూతబడిన పాఠశాలల భవనాలను, నియోజకవర్గంలో మంజూరు అయి, ఇతర ప్రదేశాల్లో నడుస్తున్న రెసిడెన్షియల్ పాఠశాలలకు కేటాయించాలన్నారు. నియోజకవర్గంలో 3 ఎస్సి, 4 బిసి, ఒక మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలు ఉండగా, స్వంత భవనాలు లేని వాటికి స్థల కేటాయింపు అయినచోట భవనాల నిర్మాణానికి ప్రతిపాదనలు సమర్పించాన్నారు. కట్టలేరు పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. జాలిముడి పనులు అసంపూర్తిగానే అప్పగించారని, మిగులు పనులు పూర్తి చేయించాలని అన్నారు. జాలిముడి ప్రాజెక్ట్ రెండో దశ పనులకు సర్వే ప్రక్రియ చేపట్టాలని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. జాలిముడి కుడి, ఎడమ కాల్వల ఆధునికీకరణ చేయాలన్నారు. స్నానాల లక్ష్మీపురం దేవాలయాన్ని అభివృద్ధి పర్చలన్నారు. నదికి ఇరువైపులా స్నానఘట్టాలు ఏర్పాటు చేయాలన్నారు. మధిర పెద్ద చెరువు, జమలాపురం, ఇంద్రాయ చెరువు బండ్లను అభివృద్ధి చేయాలన్నారు. నియోజకవర్గ పరిధిలో 131 గ్రామ పంచాయతీలు ఉన్నట్లు, ఇంకనూ స్వంత భవనాలు లేని పంచాయతీలకు భవనాల నిర్మాణానికి ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. పంచాయతీలకు నూతన భవన నిర్మాణాలు చేపట్టి, ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్నవాటి జాబితా ఇవ్వాలన్నారు. కనెక్టివిటీ లేని అనుబంధ గ్రామాలకు రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ తరగతుల నిర్వహణకు చర్యలు చేపట్టాలన్నారు. నియోజకవర్గ పరిధిలో 245 ప్రభుత్వ పాఠశాలలు ఉండగా, 89 పాఠశాలల్లో మన ఊరు-మన బడి కార్యక్రమంలో అభివృద్ధి పనులు చేపట్టగా, 50 పాఠశాలల్లో పనులు పూర్తికాగా, 14 పాఠశాలల్లో పెయింటింగ్ పనులు పూర్తయి, పునః ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. ప్రయివేటు పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలు పాటించాలని, అధికారులు అన్ని పారామీటర్స్ తనిఖీలు చేయాలన్నారు. అధికారులు సమన్వయంతో పనిచేయాలని, పనుల పూర్తికి చిత్తశుద్ధితో కృషి చేయాలని ఆయన అన్నారు. అనంతరం రూ. 34 కోట్లతో నూతనంగా నిర్మిస్తున్న 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి భవన నిర్మాణాన్ని క్షేత్ర స్థాయిలో ఉపముఖ్యమంత్రి పరిశీలించారు. ఆసుపత్రి ప్లానును పరిశీలించి, అధికారులకు సూచనలు చేశారు. అనంతరం రూ 2.65 కోట్లతో నిర్మించిన మినీ స్టేడియంను సందర్శించి పరిశీలించారు. మిగులు పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. 400 మీటర్ల అథ్లెటిక్ ట్రాక్, క్రికెట్ పిచ్, లాంగ్ జంప్ కోర్ట్, అవుట్ డోర్ ఖోఖో కోర్ట్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అనంతరం ప్రభుత్వ కళాశాల, డిగ్రీ కళాశాల ను పరిశీలించారు. కళాశాల స్థలానికి ప్రహరి గోడ నిర్మాణం చేపట్టాలన్నారు. కళాశాల విద్యార్థులు మినీ స్టేడియంలో క్రీడా ఏర్పాట్లను సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని ఉపముఖ్యమంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇర్రిగేషన్ సిఇ విద్యాసాగర్, పీఆర్ ఎస్ఇ చంద్రమౌళి, ఆర్ అండ్ బి ఎస్ఇ శ్యామ్ ప్రసాద్, జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా. బి. మాలతి, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, ఆరోగ్య శాఖ ఇఇ ఉమామహేశ్వర రావు, జిల్లా పర్యాటక అధికారి సుమన్ చక్రవర్తి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ మట్టి తవ్వకాలపై సమగ్ర నివేదిక

**మైనింగ్ మాఫియాను తక్షణమే అరికట్టాలి**

**దోషులు ఎంతటివారైనా వదిలిపెట్టొద్దు**

**బెరైటీస్ పై నిరంతరం నిఘా**

**రఘునాథపాలెంలో ఘటనలపై సమీక్ష**

**గనులశాఖా అధికారులతో మంత్రి తుమ్మల**

**రఘునాథపాలెం ప్రభాతవార్త ,జనవరి 16:**

ఖమ్మంజిల్లా రఘునాథపాలెం మండలంలో గత కొన్నేళ్లుగా గుట్టల్ని కొల్లగొట్టి కోట్లాదిరూపాయల ప్రభుత్వ ఖజానాకు గండి కొట్టి అక్రమంగా మట్టి తవ్వకాలు జరిపి సొమ్ము చేసుకున్న వాటిపైసమగ్ర నివేదిక అందచేయాలని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ ,చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. మంగళవారం రఘునాథపాలెం మండలంలో



చోటుచేసుకున్న ఘటనలపై సచివాలయంలో గనుల శాఖ సంచాలకులతో సమీక్షా, సమావేశం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలోని ఖమ్మం నియోజకవర్గ పరిధిలోని రఘునాథపాలెం మండలంలో పెద్ద ఎత్తున ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా మట్టి తవ్వకాలు జరిపిన తీరుతెన్నులపై మంత్రి అసహనం వ్యక్తం చేశారు. ఇంత జరుగుతున్నా అధికార యంత్రాంగం ఎందుకు పట్టించుకోలేదని స్వయంగా లోకాయుక్త ఆ ప్రాంతాన్ని సందర్శించి ప్రభుత్వానికి అప్పట్లో నివేదిక సమర్పించినా విధించినా కోట్లాదిరూపాయల జరిమాన సంబంధిత బాధ్యులనుంచి వసూలు చేయకపోవడం బాధ్యతారాహిత్యం స్పష్టంగా కనిపిస్తుందన్నారు. ప్రభుత్వ పథకాలకు వినియోగించాల్సిన కొండలను తవ్వి గుట్టలను పీల్చిపిప్పి చేసి సొంత వ్యాపారాలు చేసుకొని కోట్లు గడించిన వారి వివరాలు లెక్కలతో సహా నివేదిక రూపంలో అందచేయాలన్నారు. ప్రభుత్వ గుట్టల్ని, భూముల్ని ఎడారిగా మార్చి గతంలో వారి కబంద హస్తాల్లో జరిగిన అక్రమ మైనింగ్ మాఫియాను సైతం అరికట్టాల్సిన ఆవశ్యకతను మంత్రి వివరించారు. దోషులు ఎంతటివారైనా వదిలి పెట్టొద్దని బెరైటీస్ పై నిరంతరం నిఘాపెట్టాలని మంత్రి ఆదేశించారు. రఘునాథపాలెం గుట్టల్లో జరిగినా, జరుగుతున్న పరిణామలపై జాప్యం చేయకుండా నిర్దేశించిన గడువులోగా వాస్తవ పరిస్థితుల్ని క్షేత్రస్థాయిలోకి వెళ్లి నివేదికను రూపొందించి సమర్పించాలని మంత్రి సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో రాష్ట్ర గనుల శాఖ సంచాలకురాలు కాత్యాయనీదేవి, సహచర అధికారులు పాల్గొన్నారు.

## తమ్మినేని ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరం

**(మొదటి పేజీ తరువాయి..)**

చికిత్స పొందుతున్న తమ్మినేని ఆరోగ్య పరిస్థితి ప్రస్తుతం ఆందోళనకరంగా ఉందని వైద్యులు తెలిపారు. వైద్యులు వివిధ పరీక్షలు చేశారు. సంక్రాంతి కావడంతో సొంతూరు ఖమ్మం రూరల్ మండలం తెల్దారుపల్లికి తమ్మినేని వచ్చారు.

# అక్రమంగా తరలిస్తున్న మద్యం పట్టివేత

**అనుమతి లేకుండా ఖమ్మం నుండి ఏపికి తరలిస్తున్నట్లు వెల్లడించిన ఎస్సై శంకర్ రావు**

**కొణిజర్ల జనవరి 16 ప్రభాత వార్త :**

అక్రమంగా కారులో తరలిస్తున్న మద్యం సీసాలను పట్టుకున్నట్లు స్థానిక కొణిజర్ల ఎస్సై శంకర్ రావు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై తెలిపిన వివరాలు ప్రకారం స్థానిక కొణిజర్ల పోలీస్ స్టేషన్ సిబ్బంది విధుల్లో భాగంగా మంగళవారం వాహన తనిఖీలు చేస్తుండగా ఖమ్మం వైపు నుండి కారులో ఇద్దరు వ్యక్తులు తాతా రాజేష్ , బోల్ల పవన్ కుమార్ ఇద్దరిది జి కొండూరు గ్రామం, మండలం.కృష్ణ జిల్లా.ఖమ్మం లో కొన్ని వైన్స్ షాప్‌ల నందు సుమారు 168 మద్యం సీసాలను కొనుగోలు చేసి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోనికి అనుమతులు లేకండా తీసుకు వెళ్తుండగా ఆపి చెక్ చేసి సీజ్ చేసినామని, ఇట్టి మద్యం విలువ సుమారు రూ “ 1.94.570 వరకు ఉంటుందని, వీరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని స్థానిక ఎస్సై శంకర్ రావు తెలిపారు.

# అప్పుల రాష్ట్రాన్ని గట్టెక్కిస్తా..

**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

**బోనకల్, ప్రభాతవార్త**



గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఏడు లక్షల కోట్ల రూపాయల అప్పు చేసి రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిన రాష్ట్రాన్ని గట్టెక్కించి ఆర్థిక వ్యవస్థను గాడిన పెడతామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. మంగళవారం బోనకల్ మండల కేంద్రంలోని సాయిబాబా గుడి ఎదురుగా కాంగ్రెస్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పౌర సన్మాన కార్యక్రమానికి ఆయన సతీమణి నందిని విక్రమార్కతో కలిసి భట్టి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయా రాజకీయ పక్షాల పార్టీల నాయకులు శాలువాలు కప్పి, పూల దండలు వేసి ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పార్టీ శ్రేణులు, ప్రజలను ఉద్దేశించి సుదీర్ఘమైన ప్రసంగం చేశారు.

10 ఏండ్లు పరిపాలన చేసిన గత బిఆర్ఎస్ ప్రభుత్వం 7 లక్షల కోట్ల రూపాయల అప్పు చేసి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టి అధోగతి పాలు చేసిందన్నారు. ఆర్థిక సంక్షోభంతో కొట్టుమిట్టాడుతున్న ఈ రాష్ట్రాన్ని అప్పుల ఊబి నుంచి గట్టెక్కించి, ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టడానికి పని చేస్తానని చెప్పారు. గతహొప్రభుత్వం విద్యుత్తు రంగంపై 1.10 లక్షల కోట్ల రూపాయల భారం మోపిందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పాల్పడిన ఆర్థిక అరాచకంతో అప్పుల ఊబిలోకి నెట్టి వేయబడిన రాష్ట్రాన్ని ప్రగతిశీల భావాలతో అభివృద్ధి చేసి ముందుకు తీసుకెళ్తామే తప్పా, వెనుకడుగు వేసే ప్రసక్తేలేదని తేల్చి చెప్పారు.

రాష్ట్రం అప్పుల పాలైనప్పటికి ప్రభుత్వ ఉద్యోగులకు మొదటి వారంలోనే జీతాలు ఇచ్చామన్నారు.

ప్రభుత్వంలోని ప్రతి వ్యవస్థ, సంస్థ నా కోసమే ఏర్పాటు చేశారని ప్రతి పౌరుడు భావించే విధంగా జవాబుదారిగా పాలన అందిస్తామని వెల్లడించారు. ఎన్నికల అప్పుడే రాజకీయాలు తప్పా.., ఇప్పుడు పాలన, అభివృద్ధి తమకు ముఖ్యమన్నారు. ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకోవడం అందరి సమిష్టి బాధ్యత అని గుర్తు చేశారు. ఆరు గ్యారెంటీలను రాజకీయాలకు అతీతంగాహా అందరికీ ఇవ్వడమే ఇందిరమ్మ ప్రజాపాలన లక్ష్యం అని వివరించారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీల హామీలను లబ్ధి పొందే విధంగా చూడాల్సిన బాధ్యత కాంగ్రెస్ కార్యకర్తలపై ఉందని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గ ప్రసాద్, మండల అధ్యక్షులు దుర్గారావు, జిల్లా నాయకులు పైడిపల్లి కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

# ఇరువర్గాల మధ్య ఘర్షణ - ఏడుగురికి తీవ్రంగా గాయాలు



నేలకొండపల్లి, జనవరి 14 ప్రభాతవార్త:

పాత కక్షల నేపథ్యంలో రెండు వర్గాల వారు పరస్పరం ఘర్షణ పడి కర్రలు, రాళ్ళతో బహిరంగంగా ఒకరి పై ఒకరు కేకలు వేస్తూ అరుస్తూ దాడులు జరుపుకున్న సంఘటన ఆదివారం నేలకొండపల్లిలో జరిగింది. ఇరువర్గాల పరస్పర దాడులతో రణరంగంగా మార్చారు. ఈ ఘర్షణ దాడులలో ఇరు వర్గాలకు చెందిన 7గురికి తీవ్రంగా గాయాలైనాయి. భాదితులలో మహిళలు కూడా ఉండటం గమనార్హం. ఈ ఘటనకు సంభందించి స్దానికులు తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. ముదిగొండ మండలంలోని గోకినేపల్లి గ్రామంకు చెందిన కొంత మంది యువకులకు, గువ్వలగూడెం గ్రామంకు చెందిన మరి కొంత మంది యువకులకు ఆదివారం సాయంత్రం గ్రామం లోని సాయిబాబా ధ్యాన మందిరం సమీపంలో ఖమ్మం-కోదాడ ప్రధాన రహదారి పై ఘర్షణ జరిగింది. ఈ ఘర్షణ కాస్తా రణరంగంగా మారింది. గువ్వలగూడెంకు చెందిన చందు, గోపి, నవీన్, బాలరాజు నేలకొండపల్లికి వచ్చి తిరిగి స్వగ్రామమైన గువ్వలగూడెంకు వెళ్తున్నారని స్దానికులు చెప్పారు. అదే సమయంలో గోకినేపల్లి గ్రామంకు చెందిన మరి కొందరు యువకులు నేలకొండపల్లికి వస్తున్నారు. ఇరువర్గాల వారు పరస్పరం ఎదురు పడ్డారు. వీరిరువురి మధ్య గత జనవరి ఒకటవ తేదీన జరిగిన ఘర్షణ గుర్తుకు వచ్చి మరొక పర్యాయం రెండు వర్గాల యువకులు ఘర్షణ పడ్డారు. అరుపులు కేకలతో ఇరువర్గాల యువకులు కర్రలు, రాళ్ళతో దాడులు చేసుకున్నారు. ఒకరినొకరు చితక బాదుకున్నారు. రహదారి పైన వెళ్ళే వారికి అసలు ఏమి జరుగుతుందో అర్థంకాక అయోమయంకు గురైనారు. అదే సమయంలో అడ్డుగా వచ్చిన మరొక ముగ్గురు మహిళల పైన కూడా దాడి చేయడంతో తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘర్షణలో మొత్తం 7గురికి తీవ్రంగా గాయాలైనాయి. గాయపడిన వారందరికి నేలకొండపల్లి ప్రభుత్వం హస్పిటల ్లో వైద్య చికిత్సలు చేసారు. ఇరువర్గాల ఫిర్యాదు మేరకు నేలకొండపల్లి పోలీసులు కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నారు.

### విశేషంగా ఆకర్షించిన బొమ్మల కొలువు

# సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా ఏర్పాటు





వైరా,జనవరి16,ప్రభాతవార్త:

వైరా మున్సిపాలిటీ పరిధిలోని మండలంలోని పలు గ్రామాల్లో విశేషంగా బొమ్మల కొలువులు ఏర్పాటు చేశారు. తెలుగు వారి పెద్ద పండుగ సంక్రాంతి ఈ పండుల్లో బొమ్మల కొలువలది ఒక ప్రత్యేక ఆకర్షణ. బాలికల్లోని అజ్ఞాత కళాభిశృద్ధి భయపడే విధంగా ఈ బొమ్మలు కొలువును ఏర్పాటు చేశారు. ఈ బొమ్మల కొలువుల్లో పక్షులు, పండ్లు, జంతువులు, ప్రకృతి తదితర బొమ్మలు కొలువులో ఉన్నాయి. అందంగా కళాత్మకంగా అమర్చిన బొమ్మలకు పేరంటానికి బంధువులు, మిత్రులను పిలిచి సంతోషంగా బొమ్మలు కొలువులను పిల్లలు అమర్చిన బొమ్మలు ఆకట్టుకున్నాయి. భక్తి త్యాగం స్నేహం సమానత్వం శ్రద్ధ పెంచడమే ఈ పండుగలల అంతరార్థం రాను రాను బొమ్మల కొలువు సాంప్రదాయాలు తగ్గుముఖం పడుతూ వస్తున్న తరుణంలో చిన్నారులు పెట్టిన బొమ్మల కొలువు విశేషంగా ఆకర్షించింది. శివాలయం అర్చకులు



సతీష్‌కుమార్‌చార్యులు మాట్లాడుతూ సకల దేవతల స్వరూపమే మీ బొమ్మలు కొలువని బాలికలే ప్రత్యేకంగా చేయడం అనేది కారణం



ఉందని గోదాదేవి పూజ చేసి గొబ్బిళ్ళు తొక్కి పాటలు పాడి అలా చేసేనత ఆ సర్వ శబ్దాలకు వారికి గోదాదేవి అనుగ్రహం కలుగుతుందని, తద్వారా పిల్లలను సకాంలో పెళ్లి అయ్యే యోగం కలుగుతుందని చెప్పారు. ఇదివరకటి కాలంలో ఇవన్నీ ఇంట్లో చేసుకునే వాళ్ళమని పంటలు గురించి దేవతల బొమ్మలు రైతులువి. అమ్మవారిని పెట్టే వారిని ఒక దీన్ క్రియేట్ చేసి పెట్టడం వలన మన క్రియేటివిటీ కూడా బయటపడుతుందని, ఇప్పుడేమో బయట షాపుల్లో కొని తెచ్చి పెడుతున్నారని ఒక బాలిక తల్లి వివరించారు.

# వైరాలో ఘనంగా సంక్రాంతి వేడుకలు

## అయ్యప్ప క్షేత్రంలో కర్పూరంతో స్వామి వారి జ్యోతి దర్శనం

వైరా,జనవరి16,ప్రభాతవార్త:

వైరా మండంలోని వైరా పట్టణంలో మున్సిపాలిటీ పరిధిలో సంక్రాంతి పండుగ ఘనంగా జరుపుకున్నారు. ఇంటి ముందు



ముగ్గులు వేసి గొబ్బెమ్మలు పేర్చారు. పిండి వంటలు చేశారు. పాడి పంటలు సంవృద్ధిగా ఉండాలని రైతులు గోవులను పూజించారు. ఈ





సందర్భంగా పండుగను పురస్కరించుకొని సంస్థలు కబడ్డీ క్రికెట్ పోటీలు నిర్వహించారు. గొబ్బమ్మలతో రథం ముగ్గులు వేసి రంగులతో రంగవల్లులు దిద్దారు. కనుమ పండుగ నాడు గ్రామాల్లో ఎద్దులను ప్రత్యేకంగా అలంకారం చేశారు. వాటికి పూలదండలు వేసి రకరకాలైన ఆభరాణాలు తొడిగి మంచి పొంగలి బోగి మంటలు వేశారు. వైరా హరిహర అయ్యప్ప క్షేత్రంలో సంక్రాంతి నాండు 18 కేజీల కర్పూరంతో స్వామి వారి జ్యోతి దర్శనం భక్తులకు చూపించారు. సంక్రాంతి రోజు నాడు అలంకరణ చేసిన ఆభరణాలను వైరా పట్టణ పురవీధుల్లో ఊరేగింపు చేసి అయ్యప్ప క్షేత్రానికి



తీసుకొచి వచ్చారు. అనంతరం స్వామి వారికి చేయించిన ఆభరణాలను అలంకరణ చేయడం అత్యంత వైభవంగా జరిగింది. అనంతరం భజనలు పడిపూజలు కార్యక్రమం వచ్చింది. భక్తులందరికి తీర్థప్రసాదాలు అందించారు. స్వామి జ్యోతి దర్శనం చూసి భక్తులు పులకించిపోయారు. అయ్యప్పక్షేత్రంలో ఉన్న అన్ని దేవాలయాల్లో ప్రత్యేక అభిషేకాలు ప్రత్యేక పూలతో అలంకరణ గోత్రనామరిచిన పూజలు సువర్ణ పుష్పార్చన పూజలు జరిపారు.

# నేరాలు-దారుణాలు

## బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

కారేపలి, జనవరి 16, ప్రభాతవార్త :



వైరా ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ ఏనాయక్ మంగళవారం కారేపల్లి మండలంలో పర్యటించి పలు గ్రామాల్లో బాధితులను, బాధిత కుటుంబాలను పరామర్శించారు. మాణిక్యారం గ్రామ పంచాయితీ దేవుని గుడితండాలో ఇటీవల తొంటి శస్త్ర చికిత్స చెయించుకొని, విశ్రాంతి తీసుకుంటున్న కొత్తూరి వీరమ్మను పరామిర్శించి, ఆరోగ్య పరిస్దితిని అడిగి తెలుసుకున్నారు. అదే తండాలో ఇటీవల మృతి చెందిన బానోత్ ఘంసీ కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చారు. అనంతరం మాణిక్యారంలో అనారోగ్యంతో బాధపడుతున్న కాంగ్రెస్ నాయకుడు ఈదర సత్యనారాయణను పరామర్శించి, ఆరోగ్య పరిస్దితిని అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా ఎర్రబోడు, ఒడ్డుగూడెం, తదితర గ్రామాలలో పలువురు బాధితులను, బాధిత కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... బాధితులకు , బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీతో పాటు తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, నాయకులు దేవలా నాయక్, ఇమ్మడి తిరుపతిరావు, మల్లెల నాగేశ్వరరావు, గుగులోత్ శ్రీను, ఈసాల చాయదేవి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మేదరి వీరప్రతాప్ (టోనీ) కడియాల సుధాకర్, మేదరి రాజా, సొసైటీ డైరెక్టర్ హీరాలాల్, నాగండ్ల జగన్, కొర్లపాటి కృష్ణమూర్తి, ఈదర చలపతి, చాగంటి వెంకటేశ్వర్లు (చిన్న), గుగులోత్ భీముడు, గుగులోత్ మంగ్యా నాయక్, భూక్యా వాచ్య, ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## జపాన్ టెక్నాలజీ కృత్రిమ కాలు ఏర్పాటు



వైరా,జనవరి16,ప్రభాతవార్త:

వైరా నియోజకవర్గంలోని కొణిజర్ల మండలం అమ్మపాలెం గ్రామానికి చెందిన మదన్‌లాల్ ముఖ్య అనుచరుడు బిఆర్ఎస్ పార్టీ నాయకుడు కిలారి కిరణ్ మానవతనం చాటుకున్నారు. అదే గ్రామానికి చెందిన నిరుపేద తేజావత్ రామచంద్రకు కుడికాలు తొలగించాల్సి వచ్చింది. అదే గ్రామానికి చెందిన అతడి పరిస్థితి గురించి గ్రామస్థులు కిరణ్ దృష్టికి తీసుకొచ్చారు. ఆయన సొంత ఖర్చులతో జపాన్ టెక్నాలజీతో కృత్రిమ కాలును ఏర్పాటు చేయించారు. సేవా దృక్పథంతో ధాతృత్వాన్ని చాటుకొని గిరిజనుడికి అండగా నిలిచారు. ఈ కార్యక్రమంలో కొత్తా వెంకటేశ్వరరావు, చావగాని సైదులు, సిరియాలు, కారుకొండ బోసు, శ్రీను పాల్గొన్నారు.

## క్యాన్సర్ పేషెంట్‌కు ఆర్థిక సహాయం

వైరా,జనవరి16,ప్రభాతవార్త:



దీర్ఘకాలిక అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రి ఖర్చులకు సైతం సరైన సంపాదన లేక అనారోగ్యంతో బాధపడుతున్న పేషెంట్‌కు సహాయాన్ని లయన్స్‌క్లబ్ వైరా అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు చేతుల మీదుగా అందించారు. మునలిమడుగు గ్రామానికి చెందిన ఉపాధిహామీ పథకంలో ఫీల్డ్‌అసిస్టెంట్‌గా పనిచేస్తున్న కొమ్ము నాగేశ్వరరావు గత కొంతకాలంగా పేగుకు వచ్చినటువంటి క్యాన్సర్‌కు ఆపరేషన్ చేయించుకున్నారు. వైద్య ఖర్చుల నిమిత్తం లయన్స్‌క్లబ్ వైరా సభ్యులు గద్దె నీరజ సహకారంతో ఆర్థిక సహకారాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి చింతలపూడి వెంకటేశ్వరరావు, సంపసాల మల్లీశ్వరి, కృష్ణ, గురుస్వామి, పెనుగొండ రిషివర్ష తదితరులు పాల్గొన్నారు.




# సెమీ ఫైనల్‌కి చేరుకున్న వైఎంసీ క్రికెట్ టోర్నీ

**-ఉత్కంఠ భరితంగా సాగిన**

**కోటర్ ఫైనల్ మ్యాచ్‌లు**

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

బూర్గంపహాడ్ మండల కేంద్రంలో ముగిసిన కొటర్ ఫైనల్ మ్యాచ్‌లు, సెమీ ఫైనల్‌కి చేరుకున్న నాలుగు జట్లు. మంగళవారం ఉత్కంఠ భరితంగా సాగిన కోటర్ ఫైనల్ మ్యాచ్‌లు ఉదయం 9 గంటలకు జరిగిన మొదటి మ్యాచ్ విరాట్ లెవెన్ రామవరంపై స్కై లెవెన్ విజయం సాధించింది. స్కై లెవెన్ జట్టు ఆటగాడు రాజ 3 వికెట్లు తీసి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కించుకున్నాడు. ఇట్ట మ్యాన్ ఆఫ్ మ్యాచ్ అవార్డుని దేగల రాజు యాదవ్, మాజీ జెడ్పిటిసి బట్టా విజయ్ గాంధీ, వైఎంసీ క్రికెట్ టోర్నీ ముఖ్య సలహాదారులు గోనెల సర్వేష్, సోహెల్ పాషా చేతుల మీదుగా అందించారు. ఉదయం 11 గంటలకు జరిగిన రెండవ మ్యాచ్‌లో తేజ లెవెన్ సారపాకపై ఫరీద్ లెవెన్ పాల్వంచ వియం సాధించింది. ఫరీద్ లెవెన్ జట్టు ఆటగాడు బాల 17 బంతుల్లో 29 పరుగులు చేసి మూడు వికెట్లు తీసుకుని మ్యాన్




ఆఫ్ మ్యాచ్ అందుకున్నారు. ఇట్టి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు టోర్నమెంట్ ముఖ్య సలహాదారులు అబ్దుల్ సలీం చేతుల మీదుగా అందించారు. మధ్యాహ్నం జరిగిన ఉత్కంఠ భరితమైన మ్యాచ్‌లో ఎఫ్సిసి నగరం జట్టుపై పాల్వంచ చేజింగ్ లెవెన్ విజయం సాధించింది. చేజింగ్ లెవెన్ జట్టు ఆటగాడు ప్రవీణ్ 11 బంతుల్లో 35 పరుగులు చేసి బౌలింగ్‌లో 2 వికెట్లు దక్కించుకొని మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అందుకున్నారు. ఇట్టి అవార్డుని సీనియర్ రిపోర్టర్ మల్లారెడ్డి వారి మిత్రబృందం చేతుల మీదుగా అందించారు. నాలుగోవ మ్యాచ్ సైతం ఉత్కంఠ బరితంగా సాగింది. ముందుగా టాస్ ఓడిపోయి బ్యాటింగ్ చేసిన రంజిత్ లెవెన్ అశ్వపురం జట్టు తమ నిర్ణీత 10 ఓవర్లలో 100 పరుగుల చేసి 5 వికెట్లు కోల్పోయింది. నిర్ణీత 10 ఓవర్లలో 101 పరుగులు విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన గుంటుపల్లి జట్టు 102 పరుగులు చేసి విజయం సాధించారు. చివరి బంతి వరకు కొనసాగిన మ్యాచ్‌లో పోరాడి నెగ్గిన గుంటుపల్లి లెవెన్ భద్రాచలం జట్టు, 27 బంతుల్లో 47 పరుగులు చేసి బౌలింగ్‌లో ఒక వికెట్ దక్కించుకున్న ప్రేమ్ మ్యాన్ ఆఫ్ మ్యాచ్ అవార్డు అందుకున్నారు. ఇట్టి మ్యాన్ ఆఫ్ మ్యాచ్ అవార్డుని ఎలక్ట్రానిక్ మీడియా రిపోర్టర్ తిరుమలరెడ్డి, కమిటీ సభ్యుల చేతుల మీదుగా అందించారు. మరి బుధవారం సెమీ ఫైనల్ మ్యాచ్‌లు ఉత్కంఠ బరితంగా సాగనున్నాయి. మొదటి మ్యాచ్ ఫరిద్ లెవెన్ పాల్వంచ జట్టుపై స్కై లెవెన్ బూర్గంపహాడ్ జట్టు తలపడనుండగా, మధ్యాహ్నం 2 గంటలకు గుంటుపల్లి లెవెన్ భద్రాచలం జట్టుపై చేజింగ్ లెవెన్ పాల్వంచ జట్టు తలపడనున్నాయి.

## 16వ యూసుఫ్ ట్రోఫిలు ఆవిష్కరణ

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:




బూర్గంపహాడ్ మండల కేంద్రంలో గత 16 సంవత్సరాలుగా మిత్రుని జ్ఞాపకార్థంగా నిర్వహిస్తున్నటువంటి యూసుఫ్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంటన ట్రోఫీలను మాజీ జడ్పీటీసీ సభ్యులు బట్ట విజయ్ గాంధీ ఆవిష్కరించారు. ట్రోఫీ స్పాన్సర్ దేగల రాజు యాదవ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఒక మిత్రుని జ్ఞాపకార్థంగా 16 సంవత్సరాలు ఇంత ఘనంగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం అతిశయోక్తి కాదన్నారు. ఒక సామన్య వ్యక్తి పేరు మీద 16 సంవత్సరాలు ఒక ప్రైవేటు టోర్నమెంట్ నిర్వహించడం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చరిత్రలోనే ఇది మొదటి టోర్నమెంట్ అని చెప్పుకోవచ్చు అన్నారు. రాబోవు భవిష్యత్తులో కూడా ఈ టోర్నమెంట్ ఇంతే ఘనంగా నిర్వహించాలన్నారు. ప్రతి సంవత్సరం ట్రోఫీలు నేనే ఇస్తా అన్నారు. ఈ కార్యక్రమం దారం కృష్ణారెడ్డి, యారం రమణారెడ్డి, ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు ఎండి.సోహెల్ పాషా, గోనెల సర్వేశ్వరరావు, కన్నెబోయిన సారథీ, సత్తిపండు బొబ్బురాయుడు, యువత, క్రికెట్ క్రీడాకారులు, క్రీకెట్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో ఘనంగా ముగ్గుల పోటీలు

భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :



మంగళవారం భద్రాచలం డిగ్రీ కళాశాలలో బీఆర్ఎస్‌వీ(భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం) ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీ వేడుకలకు భద్రాచలం డివిజన్ నుండి అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది. పాల్గొన్న మహిళలలో మొదటి బహుమతి తేజ, ద్వితీయ బహుమతి ఎం.శ్వేత, తృతీయ బహుమతి ఎం.నీలిమ, పాల్గొన్న వారందరికీ ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం గ్రంధాలయ చైర్మన్ మామిడి పుల్లారావు, బీఆర్ఎస్‌వీ భద్రాచలం నియోజకవర్గం ఇన్చార్జ్ బషీర్, కడాలి నాగరాజు, అశోక్, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :




గ్రేస్ మినిస్ట్రీ బిషప్ ఎం జాకోబ్ వారి ఆధ్వర్యంలో దుమ్ముగూడెం మండలం పరిధిలో గల గ్రామాలకే దుమ్ము గూడెం, దబ్బ నూతలు, సుబ్బారావుపేట, డీ.కొత్తగూడెం, గంగోలు, మారేడుబాక, చిన్న ఆర్లగూడెం, ధర్మారం, చిన్న బండిరేవు, చింతగుప్ప, మహాదేవపురం గ్రామాలకు చెందిన సుమారు 500ల మంది ప్రభుత్వ పాఠశాల పిల్లలకు దుప్పట్లును స్థానిక సర్పంచ్‌ల చేతులమీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంసన ప్రతినిధులు తుంపెల్లి యేసురాజు, లక్ష్మీనగరం సర్పంచ్ సరియం రాజయ్య, గుడ్ల రాంబాబు, కే.జాను విల్సన్, కలప్రసాద్, కాపుల జయరాజు, జీవన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## గోమాతకు ప్రత్యేక పూజలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండలం సున్నంబట్టి గ్రామంలో వేంచేసి ఉన్నటువంటి వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో కనుమ పండుగ సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానం, హింధూ ధర్మ పరిషత్ ప్రచార కర్త పిలకా నాగేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో గ్రామస్తులు, పొరుగూరు భక్తులతో గోమాత పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. గోమాత యొక్క విశిష్టత, పండుగ రోజు స్వామి వారి ఆలయాలలో గోమాత పూజలు చేస్తే ఆగ్రామంలో ఉన్న ప్రతి ఇల్లు, పిల్ల పాపలతో, పాడిపంటలను కలిగి గ్రామం సుభిక్షంగా ఉంటుందని వేదాలు తెలియజేస్తు న్నాయని అన్నారు. అర్చకులు రాజగోపాలాచార్యులు, రాఘవశర్మ, ఆలయ అర్చకుడు వీరయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు పిలకా వెంకటరమణారెడ్డి, భక్తులు, మహిళలు, పాల్గొన్నారు.

## ఆదివాసీ గుంపులకు చేరిన శ్రీరామ స్పర్శ అక్షింతలు

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



మండలంలోని సార పాక, ఇరవెండి, పరిసర ప్రాంత ంలో అడివిలో నివ సిస్తున్న ఆదివాసీ గుంపు ప్రజలను అయోధ్య శ్రీ రామజన్మభూమి స్పర్శ అక్షింతలను చిత్రపటమును, కరపత్రమును ఇవ్వడం, అయోధ్యలో బాల రామ విగ్రహ ప్రాణ ప్రతిష్ట, అనంతరం పూజిత అక్షింతలు తలపై వేసుకొని పిల్లల్ని ఆశీర్వదించాలని, సాయం సంధ్యలో అయిదు దీపాలు వెలిగించాలని చెప్పడం జరిగింది. అదేవిధంగా గట్టు లక్ష్మీపురం గ్రామం, సారపాకలో రాజీవ్ నగట్, విజయనగర కాలనీ మారుమూల ప్రాంతంలో వితరణ జరిగింది. గత 15 రోజులుగా బూర్గంపహాడ్ మండల పరిసర ప్రాంతంలో సుమారు 30 వేల కుటుంబాలకి శ్రీరామ స్పర్శ అక్షింతలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీరామ జన్మభూమి తీర్ధ క్షేత్ర ట్రస్ట్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.వి.సుబ్రహ్మణ్యం, నాగభూషణ శాస్త్రి, సాయి కిరణ్ శర్మ, రాజశేఖర్, గోవర్ధన్, ప్రవీణ్, పూర్ణ, పవన్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామస్తుల సహకారం అభివృద్ధికి మలుపు

**-స్మశాన వాటికలో నీటి వసతి**

**-నీటి కోసం బోరును ప్రారంభించిన గ్రామస్తులు**

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

మండల పరిధిలోని మోరంపల్లి బంజర్ గ్రామం సర్పంచ్, ఉపసర్పంచ్, పాలకవర్గంతో పాటు గ్రామస్తుల సహకారంతో అభివృద్ధిలో ముందుకెళ్తుంది. కర్మకాండలు జరుపుకోవటానికి స్మశాన వాటికలో నీటి వసతి లేక ఇబ్బందులు పడుతున్న గ్రామస్తులు మంగళవారం గ్రామస్తులు అందించిన ఆర్థిక సహాయ సహకారంతో నీటి పంపు కోసం బోరువెల్ మిషన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని సదర్పంచి భూకయ దివ్యశ్రీ, ఉపసర్పంచ్ కైపు లక్ష్మీనారాయణ రెడ్డి, కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. తక్కువ లోతులోనే ఎక్కువ నీరు పడటంతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. మోరంపల్లి బంజరు గ్రామం అంటేనే సహాయ సహకారాలకు సమిష్టి కృషికి పెట్టింది పేరుగా ఉండేది. అభివృద్ధి విషయంలో కూడా గ్రామస్తులు వెంటనే స్పందించి అడిగిన వెంటనే కాదనకుండా సహాయ సహకారాలు అందించే వారన్నారు. గతంలో కూడా గ్రామస్తులు సహకారంతో గ్రామపంచాయతీకి వైకుంఠ రధాన్ని అందించిన ఘనత మండలంలో ఏ గ్రామ పంచాయతీకి లేని వైకుంఠ రథం మొరంపల్లి బంజరు గ్రామానికి ఉండటం అదృష్టం అన్నారు. కుల మత రాజకీయాలు అనే భేధం లేకుండా గ్రామస్తులు అభివృద్ధి విషయంలో తోడ్పాటు అందించడం ఆనందాయకమన్నారు. ఇదే గ్రామంలోనే మూడు సేవ ట్రస్టులు ఉండటం కూడా ఇక్కడి పేద ప్రజల అదృష్టమన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ బత్తుల రామ కొండారెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు నగులూరు వీరారెడ్డి, సిపిఐ పార్టీ జిల్లా నాయకులు అలవాల సీతారామరెడ్డి, మాల్యాద్రి టైల్స్ ఫ్యాక్టరీ యజమాని మేడం లక్ష్మిరెడ్డి, గ్రామస్తులు కైఫ్ సుబ్బరామిరెడ్డి, మూల వెంకటరామిరెడ్డి, బి.వెంకటరామిరెడ్డి, కైపు నాగిరెడ్డి, ఆవుల వెంకట్ రెడ్డి, సారెడ్డి దామోదర్ రెడ్డి, రెండా పుల్లారెడ్డి, రత్నారెడ్డి, కామిరెడ్డి వెంకట్ రెడ్డి, మేడం మల్లారెడ్డి, కైపు వెంకటేష్ రెడ్డి, సుధాకర్, యారం కృష్ణారెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




# మధిర అభివృద్ధిలో భాగస్వాములు కావాలి

**-మధిరకు ఔటర్ రింగ్ రోడ్డు వేసి అభివృద్ధి చేస్తాము-విద్యా వైద్యం వ్యవసాయంపై ప్రత్యేక దృష్టి**
**-సాగునీటి ప్రాజెక్టుల ఆధునీకరణకు చర్యలు -అఖిలపక్ష నాయకులతో డిప్యూటీ సీఎం భట్టి సమావేశం**



**చింతకాని, ప్రభాతవార్త**

మధిర నియోజకవర్గ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కోరారు. మంగళవారం మధిర ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి యాక్షన్ ప్లాన్ రూపొందించడానికి అఖిలపక్ష నాయకులతో డిప్యూటీ సీఎం భట్టి సమావేశం అయ్యారు. ఈ సమావేశానికి కాంగ్రెస్, బీఆర్ఎస్, తెలుగుదేశం, బీజేపీ, సిపిఐ, సీపీఐ(ఎం) నాయకులు హాజరైయ్యారు. నియోజకవరగన అభివృద్ధి యాక్షన్ ప్లాన్ రూపొందించడానికి వారితో గంటన్నర పాటు సుదీర్ఘంగా చర్చించారు. నియోజకవర్గ అభివృద్ధికి చేయాల్సిన పనుల గురించి పార్టీల వారీగా ప్రతిపక్ష నాయకుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. మధిర పట్టణ అభివృద్ధికి ఔటర్ రింగ్ రోడ్డు వేసి వ్యవసాయ అనుబంధ పరిశ్రమలు తీసుకురావడానికి కృషి చేస్తానని వెల్లడించారు. మధిర నుంచి అంబార్పేట మీదుగా హైదరాబాదుకు వాహనాల రాకపోకలు పెరిగిన క్రమంలో చెరువు కట్టను విస్తరించి కట్టపైన రోడ్డు వెడల్పు చేయడానికి సత్వరమే చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. మధిర పట్టణంలో గత కొంత కాలం నుంచి వీధి వ్యాపారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించడానికి ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా వారు వ్యాపారం చేసుకోవడానికి రోడ్డును కేటాయించి అక్కడ వారి వ్యాపారం సజావుగా జరిగే విధంగా చర్యలు తీసుకుంటానని చెప్పారు. మధిర పట్టణంలో పూర్తిగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. మధిర నియోజకవర్గంలోని జాలుముడి, కట్టలేరు, పండ్రేగుపల్లి సాగునీటి ప్రాజెక్టుల ఆధునీకరణ, లెఫ్ట్, రైట్ కెనాల్స్ పనులను పూర్తి చేయించి మరింత ఆయ కట్టును సాగులోకి తీసుకొస్తామని వెల్లడించారు. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడానికి తాను కృషి చేస్తానని, అభివృద్ధికి అన్ని రాజకీయ పక్షాలు సంపూర్ణంగా సహకరించాలని విజ్ఞప్తి చచేశారు. ఎన్నికల సమయంలోనే రాజకీయాలని ఎన్నికల తర్వాత తనకు అభివృద్ధి ముఖ్యమన్నారు. ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులు మధిర నియోజకవర్గ అభివృద్ధికి కీలక సూచనలు చేశారు. మధిరను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ప్రకటించాలని, ఆర్టీవో కార్యాలయం ఏర్పాటు చేయాలని, మధిరలో పలు రైళ్ల ఆపడానికి చర్యలు తీసుకోవాలని, డిపోలో బస్సుల సంఖ్య పెంచడంతో పాటు స్టాఫ్ నియామకం చేయించాలని, పట్టణానికి రెండు కిలోమీటర్ల దూరంలో డంపింగ్ యార్డ్, ధర్నా చౌక్, రైల్వే అండర్ పాస్ బ్రిడ్జి, లెదర్ పార్క్ ప్రారంభానికి తగిన చర్యలు, వైరా నుంచి ఎర్రుపాలెం వరకు డబుల్ రోడ్డు వేయించాలని, మధిర పట్టణానికి సుందరీకరణ చేయాలని, పంప్ హౌస్ వద్ద ఖాళీగా ఉన్న మున్సిపల్ స్థలంలో పార్కును ఏర్పాటు చేయాలని, అంబేద్కర్ సెంటర్ నుంచి తాళ్లూరు ఎక్స్ రోడ్ వరకు డబుల్ రోడ్డు వేయించడంతో పాటు శివాలయం వద్ద బ్రిడ్జి నిర్మాణం చేయించాలని, తహసిల్దార్ కార్యాలయం పక్కన మెయిర్ రోడ్‌లో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేయించాలని భట్టి విక్రమార్కకు విజ్ఞప్తి చేశారు. జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని టెంపుల్ సిటీగా, ఆధ్యాత్మిక పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయాలని కోరగా టెంపుల్ అభివృద్ధికి కావలసిన యాక్షన్ ప్లాన్ తాను రెడీ చేయిస్తున్నట్లు అఖిలపక్ష నాయకులకు వివరించారు. అఖిలపక్ష నాయకులు ఇచ్చిన సలహాలు సూచనలతో పాటు నియోజకవర్గంలో ఇందిరమ్మ డైరీ ఏర్పాటు చేసి ఉపాధికి బాటలు వేయనున్నట్లు వెల్లడించారు. విద్య, వైద్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తానని ఈ సందర్భంగా వారికి డిప్యూటీ సీఎం భట్టి హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ మొండితోక లత, వైస్ చైర్మన్ శీలం విద్యా లత, కాంగ్రెస్ పార్టీ నాయకులు సోరంశెట్టి కిషోర్, వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కోన ధని కుమార్, మునుగోటి వెంకటేశ్వర్లు, తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ రామనాథం, మల్లాది హనుమంతరావు, మార్నేటి పుల్లారావు, బీజేపీ నాయకులు ఏలూరి నాగేశ్వరరావు, పాపట్ల రమేష్, సీపిఐ నాయకులు బెజవాడ రవి, సిపిఐ ఎం నాయకులు శీలం నరసింహారావు, మంద సైదులు తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా మాయవతి 68వ జయంతి వేడుకలు



**కాటారం, జనవరి 16, ప్రభాతవార్త**

కాటారం మండలకేంద్రంలో బహుజన్ సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు బొడ్డు రాజబాబు ఆధ్వర్యంలో బిఎస్పీ జాతీయ అధ్యక్షురాలు మాయవతి 68వ జన్మదినాన్ని పురస్కరించుకొని ఆసుపత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈసందర్భంగా మంథని నియోజకవర్గ అధ్యక్షులు రామిల్ల రాకేష్, మండల అధ్యక్షులు బొడ్డు రాజబాబులు మాట్లాడారు. ఉత్తరప్రదేశ్‌కు నాలుగుసార్లు ముఖ్యమంత్రిగా ఎన్నికైన ఉక్కు మహిళ మాయవతి అని, అదేవిధంగా ముఖ్యమంత్రి ఉన్న సమయంలో పేదవారికి భూపంపిణీ చేయడంతో పాటు, మహిళలకు కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉపాధి అవకాశాలు కల్పించారు. అర్హులైన పేద అభ్యర్థులకు చాలమందికి ఐఏఎస్, ఐపిఎస్ చదువులకు అవకాశాలు, సహాయ సాకారాలు కల్పించిన ఘనత వారికే చెందుతుందని అన్నారు. అన్ని వర్గాల ప్రజలను అసెంబ్లీ, పార్లమెంట్‌కు పంపిన ఘనత మాయవతిదని అన్నారు. ఈకార్యక్రమంలో కాటారం మండల ప్రధాన కార్యదర్శి యండి మౌలానా, నాయకులు రమేష్ తదితరులు పాల్గొన్నారు.


## ఎంపి టికెట్ ఇప్పించాలని మంత్రికి వినతి

**కాటారం, జనవరి 16, ప్రభాతవార్త**



పెద్దపల్లి పార్లమెంట్ టికెట్‌ను కాంగ్రెస్ పార్టీ తరపున ఇప్పించాలని కాటారం మండలంలోని జాదరావుపేట(గూడురు) గ్రామానికి చెందిన బాడిశగండు అరుణ్ రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు విన్నవించినట్లు మంగళవారం ప్రకటనలో తెలిపారు. 2007నుండి ప్రత్యేక తెలంగాణ కొరకు ఉద్యమంలో పాల్గొన్నట్లు తెలిపారు. రాష్ట్ర ఏర్పాటులో తనవంతు సాకారం చేసినట్లు తెలిపారు. పెద్దపల్లి పార్లమెంటు పరిధిలోని 7నియోజకవర్గాల్లో నేతకాని సామాజిక వర్గం ఎక్కువగా ఉందని, కావున అట్టి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిగా ఎంపి టికెట్‌ను ఇప్పించాలని మంత్రి శ్రీధర్‌బాబును కలిసి వినతిపత్రం అందజేసినట్లు వారు తెలిపారు.

## స్మారకంగా క్రీడాకారులకు దుస్తుల పంపిణీ



**మహాముత్తారం, జనవరి 16, ప్రభాతవార్త**

మహాముత్తారం మండలకేంద్రానికి చెందిన కాల్వ చంద్రతేజ ఫ్యాషన్ డిజైనర్ తన స్నేహితుడైన లింగమల్ల మహేష్ స్మారకంగా మహాముత్తారం గ్రామానికి చెందిన కబడ్డీ క్రీడాకారులకు కబడ్డీ జెర్సీలు అందజేశారు. ఈకార్యక్రమంలో సీనియర్ జాతీయ స్థాయి క్రీడాకారులు పక్కల రాజబాపు, గొరిగె కిరణ్ కుమార్, లింగమల్ల మల్లేష్, కార్తీక్, పుట్టల వెంకట రాజం తదితర క్రీడాకారులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ఓటమితో ప్రజాప్రతినిధుల్లో తగ్గిన జోష్..

**-అభివృద్ధి పనులపై అనుమానాలెన్నో..!?**
**-కాంగ్రెస్ వైపు ప్రజాప్రతినిధుల చూపు..?**
**-ససేమీరా అంటున్న కాంగ్రెస్ నాయకులు**

**చిట్యాల, జనవరి 16, ప్రభాతవార్త**

అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఓటమితో మండలంలోని ప్రజాప్రతినిధుల్లో జోష్ పూర్తిగా తగ్గింది. గత పదేళ్లుగా జిల్లా వ్యాప్తంగా జోష్ కొనసాగించిన పార్టీ నేతలు, ప్రజాప్రతినిధులు ఒక్కసారిగా గ్రామాలకు పరిమితమై చతికిల పడినట్లు తెలుస్తోంది. అయితే పదవీకాలం ముగిసిన అనంతరం రాజకీయ భవితవ్యం ఏంటని మిమాంసలో పడ్డారు. గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులపై అనుమానాలతో ప్రజాప్రతినిధులు కొట్టుమిటాడుతున్నారు. ఎన్నికలకు ముందు శంకుస్థాపన జరిగిన పనులు పూర్తిగా రద్దుకావడంతో నిరాశకులోనై తమ పదవి కాలంతోపాటు, రాజకీయ భవిష్యత్తుపై అంతర్ మధనంతో తమకు తామే ప్రశ్నల వర్షం కురిపించుకుంటున్నారు. అయితే పార్లమెంటు ఎన్నికల వరకు వేచి చూసిన అనంతరం వారి భవిష్యత్తు రాజకీయాలకు దారులు వేసుకునే అవకాశం కల్పించుకోనున్నట్లు తెలుస్తోంది. 2024ఏడాది పూర్తిగా ఎన్నికల సంవత్సరంగా ఉండబోతున్నట్లు భావించుకుని రాజకీయ భవిష్యత్తుపై టిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు సామూహికంగా చర్చల అనంతరం పార్టీలు మారే అవకాశం ఉండబోతున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే కొంతమంది బిఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకు టచ్‌లో ఉన్నట్లు తెలుస్తోంది. కొంతమంది ప్రజాప్రతినిధులు గోప్యంగా వెళ్లి కలుస్తున్నట్లు సమాచారం.

అయితే బయటకు మాత్రం మర్యాదపూర్వకంగా కలిసినట్లుగా చెబుతుండడం విశేషం. బిఆర్ఎస్ పార్టీ నాయకులను, ప్రజాప్రతినిధులను కాంగ్రెస్ పార్టీలోకి చేర్చుకునే ప్రసక్తేలేదని కాంగ్రెస్ నాయకులు చెప్పకనే చెబుతున్నారు. అధికారంలేని సమయంలో పార్టీ జెండాలు పట్టుకుని, పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తూ నిరసించిపోయినా కాంగ్రెస్ నాయకులకు పార్టీ గెలుపు కొండంత అండనిచ్చింది. పదవుల కోసం, పార్టీలు మారి కాంగ్రెస్ కార్యకర్తలకు వచ్చే అవకాశాలను దక్కించుకోవాలని చూస్తే ఒప్పుకునేది లేదని ఇప్పటికే వాట్సప్ గ్రూపుల్లో పోస్టులు పంపడం జరుగుతోంది,

ఇప్పట్లో పంచాయతీ ఎన్నికలు లేవని ప్రభుత్వం అందుకు సిద్ధంగా లేదన్న విషయాన్ని తెలుసుకున్న ప్రజాప్రతినిధులు దూకుడుగా ప్రవర్తించకుండా స్తబ్ధంగా ఉండిపోయారు. పార్టీ కార్యకలాపాలకు దూరంగా ఉంటూ కేవలం శుభ కార్యకలాపాలకు వెళ్తూ కాలం గడుపుతున్నారు. మండలకేంద్రం వైపు చూడకుంగా , కార్యాలయాలకు దూరంగా ఉంటూ సొంత పనులు అధిక సమయాన్ని వెచ్చిస్తూ సమయాన్ని గడుపుతున్నారు. అయితే గతంలో పూర్తిచేసిన పనులకు బిల్లులు చెల్లించాలని అధికారులకు ఒత్తిడి పెంచుతున్నట్లు తెలుస్తోంది.

ఏదిఏమైనా కొంతమంది ప్రజాప్రతినిధులు పార్టీలు మారకుండా బిఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుతామని చెప్పడం విశేషం. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలు అమలైతే కాంగ్రెస్ పార్టీలోకి భారీ వలసలు తప్పవని మండల ప్రజలు భావిస్తున్నారు. ఎన్నికల సమయంలో ఏపార్టీకి సపోర్ట్ చేయకుండా ఉన్నా 'గోపి'లు ఫలితాలు తేలాక తాము కాంగ్రెస్ పార్టీకే సపోర్ట్ చేసి ఓట్లు వేసినట్లుగా బాహటంగా చెప్పడం విస్మయానినఇ గురిచేస్తోంది. రానున్న రోజుల్లో రాజకీయ పార్టీ వ్యవహారం రోజుకోమలుపు తిరుగుతోందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.




## బలహీన వర్గాలకు బాసటగా నిలిచిచంది మాయావతి

కొత్తగూడెం, ప్రభాతవార్త:



బలహీన వర్గాలకు బాసటగా నిలిచి వారి అభివృద్ధే లక్ష్యంగా బహుజన్ సమాజ్‌వాది పార్టీ జాతీయ అధ్యక్షురాలు మాయావతి ముందుకుసాగుతుందని ఆ పార్టీ జోనల్ ఇంఛార్జీ యెర్రి కామేశ్ అన్నారు. సోమవారం మాయావతి 68వ జన్మదనంను పురస్కరించుకుని కొత్తగూడెం పట్టణంలోని మధురబస్తీలో జల్యాణ్‌జనదివస్‌పేరుతో కార్యాక్రమాన్ని నిర్వహించారు.. దేశంలోనే అతిపెద్ద రాష్ట్రానికి 4సార్లు ముఖ్యమంత్రిగా బాధ్యతలను నిర్వహించి ప్రజారంజక పాలనను అందించడమే కాకుండా బహీన వర్గాల అభివృద్ధే లక్ష్యంగా సంక్షేపథకాలను అందిచారన్నార. సఫాయి కార్యికులను రెగ్యులరైజ్ చేయడమే కాకాండా నూతన ఇద్యాలయాలను ఏర్పాటు చేసి విద్యకు పెద్దపీత వేశారని గుర్తు చేశారు. అబేంద్కర్ గ్రామ నిర్మాణం పథకం ద్వారా 28419 గ్రామాలను అభివృద్ధి చేశారని తెలిపారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీఎస్పిని అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఆ కార్యక్రమంలో జిల్లా సలహాదారులు గధం మల్లికార్జున్‌రావు, అసెంబ్లీ అధ్యక్షుడు చేనిగరపు నిరంజన్ కుమార్, వీరు నాయక్, గుడివా రాజేందర్, వంగా రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యం

లక్ష్మీదేవిపల్లి, ప్రభాతవార్త:

కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే వికసిత్ భారత్ సంకల్ప యాత్ర లక్ష్యమని కేంద్ర ఈశాన్య రాష్ట్రాల సహకార మంత్రి బీఎల్ వర్మ అన్నారు. సోమవారం కొత్తగూడెంలోని లక్ష్మీదేవిపల్లి సీతారాంపురంలో ఏర్పాటు చేసిన యాత్రలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ప్రధాని నరేంద్రమోడీ పాలనలో గడిచిన పదేళ్లకాలంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చూశామాని తెలిపారు. ప్రపంచంలోనే దేశాన్ని 1స్థానికి తీసుకొచ్చేందుకు అలుపెరగని విక్రమార్కుడిగా రోజుకు 18గంటలు పనిచేస్తున్నారని తెలిపారు. 11వ స్థానంలో ఉన్న భారతదేశాన్ని 5వ స్థానానికి తీసుకొచ్చిన ఘనత ఆయనకే దక్కుతుందని 2047కల్లా భారత దేశాన్ని 1గా ప్రపంచ పటంలో నిలబెడతారని తెలిపారు. ప్రతి పేదవాడు అభివృద్ధిలో ముందుకు సాగాలనే ఉద్దేశ్యంతో జీరో అకౌంట్, సుకన్య యోజన, ఇళ్లు లేని పేదలకు ఇళ్ల నిర్మాణాలు, రైతులకు ఆర్థిక సహాయం, ప్రధాన మంత్రి భీమా యోజన, స్టాండ్ అఫ్ ఇండియా, ప్రతి పేదవానికి నెలకు 5కేజీల ఉచితబియ్యం వంటికి ఎన్నో పథకాలను మోదీ ప్రభుత్వం అందించిందని అన్నారు. అర్హత ఉన్నా అందిని వారు ఈ పథాకాలను సద్వినియోగం చేసుకోవాలనే ఉద్దేశ్యంతోనే వికసిత్ భారత్ సంకల్ప యాత్రను నిర్వహిస్తూ ప్రజల్లోకి వెళుతున్నామన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను ఆయన తిలకించారు. ప్రధానమంత్రి ఉజ్వల యోజన కింది మంజూరైన గ్యాస్ కనెక్షన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భాజాపా జిల్లా అధ్యక్షులు రంగా కిరణ్, లీడ్ బ్యాంక్ మేనేజర్, వివిధ బ్యాంకుల అధికారులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.




## విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

పాల్వంచ, ప్రభాతవార్త:



ఇటీవల జరిగిన వివిధ స్థాయి విద్యార్థులకు నిర్వహించిన క్రీడాపోటీల్లో గెలుపొంది అత్యున్న ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు ప్రత్యేక శిక్షణ అందించి ఇంటర్ సొసైటీ లీగ్ పోటీల్లో పాల్గొనేందుకు వెళుతున్న క్రీడాకారుల బస్సను ఏటీడీవో నర్సింహారావు, క్రీడల అధికారి యు.నాగేశ్వర్‌రావు, హెచ్‌ఎం చందు జెండా ప్రారంభించారు. విద్యార్థులతో పాటు పిఈటీలను, కోఆర్డి నేటర్లను పంపిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు మెరుగైన క్రీడశిక్షణను అందించాలని తెలిపారు. క్రీడల్లో విద్యార్థులు విజయం సాధించాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## జన్మదినం సందర్భంగా వృద్ధాశ్రమానికి చేయూత

పాల్వంచ, ప్రభాతవార్త:



పాల్వంచ వృద్ధాశ్రమంలో నివసించే వారికి జన్మదినం సందర్భంగా వృద్ధాశ్రమానికి 50కేజీల బియ్యం, పాలు, పండ్లు, బ్రెడ్లను పంపిణీ చేశారు. సోమవారం జన్మదినం సందర్భంగా వృద్ధులకు, పేదలకు తోచిన సాయం అందించాలని అన్నారు. భగవంతుడు ఇచ్చిన దానిలో ఎంతో కొంత ప్రతి ఒక్కరు తమ వంతు సాయంగా అందించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ రాష్ట్ర నాయకులు నాయకులు సొయం సత్యనారాయణ, కోరేం రమేశ్, పద్దం నాగరాజు, కొండ్రు శ్రీరాములు. సోయం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## రామనామ సంకీర్తన రథయాత్ర

పాల్వంచ అర్బన్, ప్రభాతవార్త:



దశావతారములోగల శ్రీరావతారం ఆలయం నందు అయోధ్యలో ఈ నెల 22న జరగనున్న శ్రీరామచంద్ర స్వామివారి పున: ప్రతిష్ట వేడుకను పురస్కరించుకుని శ్రీరామ సంకీర్తన రథయాత్రను ఈ నెల 21వ తేదీన నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ రథయాత్రకు సంబందించి పురవీధులతో పాటు రథయాత్ర రుట్‌మ్యాప్‌ను జిల్లాఎస్పికి మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ కోట్లాది మంది ఆరాధ్యదేవుడు శ్రీసీతారమచంద్ర స్వామి ఆశీస్సులు అందరికీ ఉండాలని తెలిపారు. ఈ సందర్భంగా కరపత్రాలను జిల్లా ఎస్పీ, పాల్వంచ డీఎస్పీ, డాక్టర్ సుధాకర్ దంపతుల చేతులమీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ శ్రీరామ సవాదళ్ వారిచే ఊరేగింపు 10వేల మందితో కొనసాగుతుందని అన్నారు. ఊరేగింపులో బాగంగా కళాకారులచే డప్పు వాయిద్యాలు, కూచుపూడి నృత్యాలు, వివిధ కళాకారులచే నిర్వహించే కార్యక్రమాలతో ఆధ్యాత్మికత శోభ పెల్లుబెక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్, ఆర్ఎస్ఎస్, పాల్వంచలో ఉన్న అన్ని ఆలయ కమిటీ వారి ఆధ్వర్యంలో జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ రథయాత్ర కార్యనిర్వాహకులు వేణు, ఎస్‌వీఆర్‌కే, కనానంనర్ చలవాది ప్రకాశ్, ఆరుట్ల లక్ష్మణ్,నాగేశ్వర్‌రావు, దయాకర్‌రావు, చెరుకూరి స్వాతి, కోలాటం శ్రలక్ష్మి, శైలజ, దారం శ్రీనావాసరావు తదితరులు పాల్గొన్నారు.

## జైపాల్‌రెడ్డి పేరుతో దివ్యాంగులకు అవార్డులను అందించాలి

కొత్తగూడెం, ప్రభాతవార్త:



దివ్యాంగుడికా జన్మించినప్పటికీ అచంచ విశ్వాసంతో ముందుకు సాగి ఎమ్మెల్యే, ఎంపీగా కేంద్ర మంత్రిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు సాధించిన జైపాల్‌రెడ్డి సేవలకు గాను ఆయన పేరుమీద దివ్యాంగులకు అవార్డును ప్రవేశపెట్టి అందించాలని టీవీపీఎస్ అధ్యక్షుడు, వీజేఏసీ ఛైర్మెన్ గుండపనేని సతీశ్ అన్నారు. జైపాల్‌రెడ్డి జయంతిని పురస్కరించుకుని ఈ సందర్భంగా తెలంఒగాణ విభిన్న ప్రతిభావంతుల సంఘం, దివ్యాంగ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. దివ్యాంగుడైనప్పటికీ రాజకీయాల్లో అంచలంచలుగా ఎదుగుతూ ఎన్నా సేవాకార్యక్రమాలను నిర్వహించారని తెలిపారు. మలి దశతెలంగాణ ఉద్యమంలో ఆయన పోరాట పటిమ మరువలేనిదని అన్నారు. వారి జీవిత చరితను పాఠ్యపుస్తకాల్లో చేర్చాలని డిమాండ్ చేశారు. దివ్యాంగుల దినోత్సవంను పురస్కరించుకుని ఆయన పేరుతో అవార్డులు దివ్యాంగులకు అందించాలని కోరారు. జైపాల్‌రెడ్డి జీవించి ఉంటే దివ్యాంగులకు రాజకీయ భవిష్యత్తు ఉండేలా చేస్తానని గోపాల్‌రెడ్డి మాటలను గుర్తు చేశారు. దివ్యాంగులు రాజకీయాల్లో రాణించేలా ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాలోతు జగ్గుదాస్, రాము, రమణయ్య, లింగయ్య కాటి నాగేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతి దర్శనంతో తరించిపోయిన భక్తజనం

పాల్వంచ, ప్రభాతవార్త:



మకరజ్యోతిని పురస్కరించుకుని జ్యోతి దర్శనంతో అయ్యప్ప భక్తులు తరించిపోయారు. తెలంగాణ రాష్ట్రంలోనే ఎంతో ప్రసిద్ధిగాయచిన పాల్వంచ అయ్యప్ప దేవాలయానికి సోమవారం భక్తులు పోటెత్తారు. మంగళవారం జ్యోతి దర్శనం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజాకార్యక్రమాలను నిర్వహించారు. సాయంత్రం జ్యోతి దర్శణంతో భక్తులు పర్వశించి తన్మయత్వాన్ని పొందారు. ఆలయ ప్రధాన పూజారి మాదవన్ నంబూద్రి, బృందావన్ నర్సింభమూర్తి ఆధ్వర్యంలో స్వామి వారికి పూజాభిషేకం, కర్పూర జ్యోతి , స్వామి వారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయం కమిటీ సభ్యులు కనగాల రాంబాబు, మల్లెల నాగేందర్, చెరుకూరి పార్వతి, స్వీట్ మ్యాజిక దుర్గా ప్రసాద్ పాల్గొన్నారు.

## మున్నూరుకాపు నూతన కమిటీ సభ్యులకు సన్మానం

జూలూరుపాడు, ప్రభాతవార్తత:



కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకుడు, మండల మున్నూరు కాపు అధ్యక్షులు రామిశెట్టి రాంబాబు అంటే యువతకు కొండంత అభిమానమని యువకులు అన్నారు. జూలూరుపాడు మున్నూరుకాపు సంఘం నూతన కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. నూతన కమిటీ అధ్యక్షుడిగా పాలపకొల్లు గ్రామస్తుడుసీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రామిశెట్టి రాంబబు, కార్యదర్శిమల్లె నాగేశ్వర్‌రావు, ముఖ్యసలహదారుడు రోకటి సరేశ్‌లను బేతాళపాడు యవకులు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

# బీఆర్‌టీయు, మిత్రపక్షాల యూనియన్‌లతోనే కార్మికులకు న్యాయం

**-కార్మిక విభాగం రాష్ట్ర**

**అధ్యక్షుడు రాంబాబు యాదవ్**



*బూర్గంపహాడ్ ప్రభాతవార్త:*

ఐటీసీ పిఎస్‌పిడి, బీఆర్‌టీయు, సిఐటీయు, ఐడియల్ ఎంప్లాయిస్ యూనియన్ కార్మిక సంఘాల ముఖ్య నాయకులతో మంగళవారం సారపాక పట్టణంలో యూనియన్ అధ్యక్షుడు సానికొమ్ము శంకర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో తెలంగాణ రాష్ట్ర కార్మిక విభాగం అధ్యక్షుడు జీ.రాంబాబు యాదవ్ ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. రాబోయే రోజుల్లో ఐటీసీలో జరిగే గుర్తింపు సంఘం ఎన్నికల్లో భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్, మిత్రపక్షాల సంఘాలను ఆదరించాలని కోరారు. నిరంతరం కార్మికుల సంక్షేమం కోసం, వారి కుటుంబాల సంరక్షణ కోసం పోరాటం చేస్తున్న మీకు కార్మికులు, ఉద్యోగులు అండగా నిలవాలని కోరారు. కేసీఆర్, కేటీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలో ఉన్నటువంటి పరిశ్రమలతో పాటు నూతన పాలసీ ద్వారా అనేక కంపెనీలను మన రాష్ట్రంలో నెలకొల్పిన ఘనత బీఆర్ఎస్ పార్టీకే చెందింది అని అన్నారు. కావున రానున్న రోజుల్లో ప్రతి ఒక్కరు గెలుపే లక్ష్యంగా, కార్మికుల మనోభావాలు దృష్టిలో పెట్టుకొని వారి ఆలోచనా విధానం అమలు చేయాలని కోరారు. సమావేశ అనంతరం ఇటీవల ప్రమాదవశాత్తు కాలు ఫ్యాక్చర్ అయి చికిత్స పొంది ఇంటికి వచ్చిన చిన్న నాటి స్నేహితుడు మహ్మద్ అబ్దుల్ అలీంని, రాంబాబు వారి ఇంటికెళ్ళి పరామర్శించి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు అధ్యక్షులు ప్రవీణ్, ఐడియల్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శాబీర్‌తో మూడు యూనియన్‌ల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ముగిసిన నవీన్‌కుమార్ మెమోరియల్ వాలీబాల్ పోటీలు

**-గెలుపొందిన వారికి నగదు ప్రధానం**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



ఆదివాసీ సంఘ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చర్ల, దుమ్ముగూడెం మండలాల స్థాయి సోయం నవీన్‌కుమార్ మెమోరియల్ వాలీబాలన పోటీలు జనవరి 2024 ఘనంగా నిర్వహించారు. ఈ పోటీలలో ప్రథమ బహుమతిని చర్ల మండలంలోని చీమలపాడు జట్టు గెలుచుకున్నారు. ద్వితీయ స్థానంలో అచ్యుతాపురం జట్టు, మూడవ స్థానంలో పైడిగూడెం జట్టు, నాలుగవ బహుమతి దోసిలపల్లి జట్టు గెలుపొందారు. మొదటి బహుమతి రూ.15,116, అచ్యుతాపురం ఎంపీపీఎస్ ప్రధాన ఉపాధ్యాయుడు ఏ.జే.ప్రభాకర్ అందించారు. ద్వితీయ బహుమతిని రూ.7,516లు కొమరం భీంనగర్ యూత్, మూడవ బహుమతి రూ.3,116లను సివిల్ ఇంజనీర్ అయిన కొర్సా వెంకటేశ్వర్లు, నాలుగవ బహుమతిని రూ.2,516లను ఆదివాసీ మండల శాఖ తరుపున అందించారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ రాష్ట్ర అధ్యక్షుడు జయబాబు,ఏఎస్పీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సోయం కామరాజు, సీనియర్ నాయకులు కారం గాంధీ, అపక శంకర్, కొర్సా చిట్టిబాబు, సోయం కృష్ణ, మిచ్చ వెంకటేశ్వరరావు, సోయం కోటేశ్వరరావు, కుంజ బక్కయ్య, అచ్యుతాపురం సర్పంచ్ కృష్ణవేణి, ఉపసర్పంచ్ నాగమణి, కొమరం భీం యూత్ కమిటీ నుండి రేసు వెంకటేశ్వర్లు, శేఖర్, సివిల్ ఇంజనీర్‌లు కొర్సా వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకోదండరామాలయంలో భూమి పూజ

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 16 :*

మణుగూరు మండలం సమితి సింగారం గ్రామంలోని శ్రీకోదండరామాలయంలో ధ్వజస్తంభ పున:ప్రతిష్టలో భాగంగా శ్రీమల్లిఖార్జునస్వామి విగ్రహ ప్రాణ ప్రతిష్టకోసం భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడారు. ప్రజల శ్రేయస్సు కొరకు చేసే పనుల కోరకు అన్నింటా ముందుంటానన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బచ్చల భారతి, వైస్ ఎంపీపీ కేవీ రావు, ఆలయ కమిటీ అధ్యక్షులు చిన్నప్ప, మంగి వీరయ్య, దేవరెడ్డి, కాంతాచారి, నాగళ్ల సత్యనారాయణ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## అయోధ్య నిర్మాణానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ నడవడిక విడ్డూరం

**-జెట్టి వెంకటరాజు**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

అయోధ్యలో శ్రీరామమందిరాన్ని నిర్మిస్తుంటే ప్రపంచ దేశాలు హర్షం తెలియజేస్తున్నాయని, కానీ కాంగ్రెస్ పార్టీ మందిర నిర్మాణంకు వ్యతిరేక నడవడిక విడ్డూరంగా ఉందని దళిత హిందూ మాలనాడు వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు జెట్టి వెంకటరాజు అన్నారు. మంగళవారం రేగుబల్లిలోని నోముల రామకృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ .. అయోధ్యలోని రామమందిరాన్ని కూల్చేసిన బాబర్ అనే వ్యక్తి సమాధి ఆఫ్ఘనిస్తాన్‌లో ఉంటే ఆ సమాధిని గాంధీ కుటుంబసభ్యులందరూ సందర్శించారు కానీ, అయోధ్య నిర్మాణానికి వ్యతిరేకంగా నడుస్తూ దేశ ప్రజల మనోభావాలను దెబ్బతీస్తుందని అన్నారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఓడించి ప్రజలు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నోముల రామకృష్ణ, సంఘ మండల అధ్యక్షుడు జెట్టి వెంకటేశ్వర్లు, శ్రీహరి మోహన్, అనిల్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగవైభవంగా కొనసాగుతున్న బంజర మల్లన్న జాతర

*దేవరుప్పుల, జనవరి16 ప్రభాతవార్త :*

సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని దేవరుప్పుల మండలంలోని చిన్నమడూరు రెవెన్యూ పరిధిలోని బంజర గ్రామంలో ప్రతియేటా సంక్రాంతి రోజున జరిగే బంజర మల్లన్న జాతర అత్యంత వైభవంగా కొనసాగుతుంది. కోరిన కోర్కెలు తీర్చే బంజర మల్లన్నకు తమను చల్లగా కాపాడమని భక్తులు బంజర మల్లన్న గోవిందా అంటూ చేసిన జయజయ ధ్వనులతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పెద్దమడూరు మాజీ ఎంపీటీసీ జోగు భిక్షపతి ఆధ్వర్యంలో జోగు బ్రదర్స్ అన్ని వసతులు ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు కలగకుండా స్థానిక పోలీసుల ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.

## వైభవంగా సంక్రాంతి వేడుకలు

**ఘనంగా ముగ్గుల, పతంగుల పండుగా**

*జనగామ ప్రతినిధి, జనవరి16 ప్రభాతవార్త ;*



జిల్లా ప్రజలు సంక్రాంతి పర్వదినాన్ని వైభవోపేతంగా జరుపు న్నారు. పాఠశాలలకు సేలవులు రావడంతో యువతతో పాటు పెద్దలు, కుంటబ సమేతంగా వేడుకల్లో భాగంగా చిన్నారులతో పతంగుల పండుగలను జరుపుకున్నారు. పట్టణాల్లో , గ్రామాల్లో వార్డుల వారిగా మహిళలతో ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులను ప్రదానం చేశారు. అలాగే పలు ఆలయాల్లో హిందు సాంప్రదాయ ప్రకారం గోమాత పూజలను ఘనంగా జరిపించారు. ఈమేరకు అధికారులు, పోలీసులు సైతం ప్రజలకు ఎక్కడ ఇబ్బందులు లేకుండా అన్ని వసతులను అందించారు.




## కొమరం బీమ్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

*ఆళ్లపల్లి జనవరి16 ప్రభాతవార్త:*



సంక్రాంతి పండుగ సందర్భంగా మండలకేంద్రంలో మంగ్లవారం కొమరం బీమ్ యూత్ ఆధ్వర్యంలో రాఘపురం పంచాయితీలోని సీతానగరం గ్రామంలో టీపిటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగరాంబాబు ఆధ్వర్యంలోముగ్గుల పోటీలు ఘణంగా నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీలో గెలుపొందిన మహిళలకు ప్రదమ ద్వితీయ బహుమతులు అందజేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ సంక్రాంతి పండుగంటేనే మహిళలకు ముగ్గుల పండగని ప్రతి ఇంటిముందు ముత్యాలముగ్గులు రంగు రంగులతో అలంకారంగా కనపడతాయని ఈ పండుగా మూడు రోజులు మహిళలు ఘణంగా జరుపుకుంటారని ఈ సంక్రాంతి పండుగా సమయంలో మహిళలకు ఎక్కడైనా ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు ఇస్తారని వారన్నారు. ఈ కార్యక్రమంలో రమేష్ వినోద్ మద్దెల శ్రీను సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పినపాక ఎమ్మెల్యే పాయంకు సుగంధమాలతో సన్మానం

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 16 :*



పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును మంగళవారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం(ప్రజాభవన్)లో ములుగు జిల్లా మంగపేట మండల టి.కొత్తగూడెం గ్రామానికి చెందిన జాతీయ మిర్చి టాస్క్‌ఫోర్సు డైరెక్టర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నాసిరెడ్డి నాగిరెడ్డిలు ఆధ్వర్యంలో ప్రత్యేకంగా కేరళ నుండి తీసుకువచ్చిన చందనసుగంధ మాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం టి.కొత్తగూడెం ఎత్తిపోతల పథకాన్ని పునరుద్ధరించాలని మణుగూరు–టి.కొత్తగూడెం ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని, చెగర్శల నుండి టి.కొత్తగూడెం వరకు రోడ్డును అభివృద్ధి చేయాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాడి దామోదర్‌రెడ్డి, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పాయంను మర్యాద పూర్వకంగా కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

*బూర్గంపహాడ్ ప్రభాతవార్త:*

మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును మంగళవారం కనుమ సందర్భంగా బూర్గంపహాడ్ పిఎసిఎస్ వైస్ చైర్మన్ ఆవుల నాగిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎడమ కంటి పెద్ద రోశ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. కనుమ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. శాలువాతో ఘనంగా సన్మానించారు.



# ఈ ధాన్యం ఏ ఖాతాలోకి ?

**కొందరు మిల్లర్లు నేరుగా రైతుల నుంచి కొనుగోళ్ళు**

**"రబి" సిఎంఆర్ భర్తీకోసమని అనుమానాలు**

**ఎఎంసి కి పన్ను కడుతున్నారా**

**"బి-రిజిస్టర్" సంగతేంటి**

**విచ్చలవిడిగా రేషన్ బియ్యం రీసైక్లింగ్**

**అంతులేని అక్రమాలు**



**అశ్వారావుపేట-ప్రభాతవార్త**

అశ్వారావుపేట-దమ్మపేట మండలాల్లోని కొందరు రైస్ మిల్లర్లు నేరుగా రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేస్తూ, నిబంధనలను అతిక్రమిస్తున్నట్లు ఆరోపణలు కమ్ముకుంటున్నాయి. రూ.లక్షల విలువైన వడ్లకు లెక్కా పత్రం లేదనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. నిజానికి ఇలాంటి కొనుగోళ్ళకు రూల్స్ అంగీకరించకున్నా.., అనేక కారణాల చేత ఈ వెసులుబాట్లు తప్పవు. రైతుకు ముందుగా పెట్టుబడి రూపంలో ఆర్థిక సాయంతోపాటు, ప్రభుత్వం సకాలంలో ప్రొక్యూర్ చేయకపోవడం వంటి అవస్థల మూలంగా, మిల్లర్‌కి-రైతుకి ఇలాంటి అవినావభావ సంబంధం కాదనలేనిదే. ఐతే ప్రస్తుత పరిస్థితి అందుకు భిన్నం. ఇందులో గోల్‌మాల్ జరుగుతున్నట్లు తెలుస్తున్నది. గత "రబి" సిఎంఆర్ ని కొందరు సకాలంలో నిర్వాకం చేయకుండా, దాన్ని దారిమళ్ళించి, తీరా ఇప్పుడు కాంపెన్‌సేట్ చేయడానికి ఖరీఫ్ ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నట్లు ధృవపడని వార్తలద్వారా తెలుస్తున్నది. పోయినసారి ఏ మిల్లుకి ఏ తేదీన ఎన్ని ఎసికెల ధాన్యాన్ని సిఎంఆర్ గా కేటాయించారు ? వాళ్ళు తిరిగి బియ్యాన్ని ఎఫ్‌సిఐకి సమకూర్చిన తేదీ ఎప్పుడు ? ఈ తేదీల్లో ఆయా రైస్ మిల్లుల విద్యుత్ మీటర్ల రీడింగులెంత ? ఈ ప్రశ్నల సామాధానాలు కోరుతూ సంబంధిత అధికారులకు సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు చేయడం జరిగింది. వాటి జవాబులు వచ్చిన రోజున పై అనుమానాలు అధికారికంగా నివృత్తి అవుతాయి. ఇదొక అంశం. ఇకపోతే రైతుల నుంచి కొందరు నేరుగా ధాన్యాన్ని కొనుగోలు చేశారు. ఇది బహిరంగ రహస్యం. రైతు ప్రయోజనం కోసం ఈ ప్రక్రియని ఎవ్వరూ తప్పు పట్టడం లేదు. అది ధర్మం కూడా. ఆ శ్రామికుల ప్రయోజనాలు ప్రధానం. ఐతే ఈ కొనుగోళ్ళలో మెలికలు న్నాయట. అవేమంటే., ఇందాకే చెప్పుకున్నట్లు రబి సరుకుని కొందరు సకాలంలో మిల్లింగ్ చేయకుండా, వాడేసుకున్నట్లు చెబుతున్నారు. తీరా ఇప్పుడు నెత్తిమీదికొచ్చింది కాబట్టి దీన్ని ప్రాసెస్ చేసి "మమ" అనిపించ బోతున్నట్లు తెలుస్తున్నది. ఇదే నిజమైతే కనుక ఇందులో రెండు విధాల అక్రమాలుంటాయి. ఒకటేమో సివిల్‌సప్లయిస్ వారు కేటాయించిన కన్‌సైన్‌మెంట్‌ని ఎప్పుడు పడితే అప్పుడు ఎఫ్‌సిఐ కి ఎలా సరఫరా చేస్తారు ? ఇందులో మిల్లర్ విచక్షణే ఉంటుందా ? ఇక్కడ రూల్స్ ఏమీ అవసరం లేదా? ఇక రెండో అంశాన్ని చూద్దాం. రైతులనుంచి నేరుగా ధాన్యాన్ని కొన్నప్పుడు వ్యవసాయ మార్కెటింగ్ కమిటి (ఎఎంసి) వారికి 1శాతం పన్ను చెల్లించారా ? సివిల్‌సప్లయిస్ వారి పర్యవేక్షణలో "బి-రిజిస్టర్" నిర్వహిస్తున్నారా ? మిల్లుల్లో క్రమం తప్పకుండా తనిఖీలు జరుగుతున్నాయా ? ఇది చాలా పెద్ద అంశం. లోతుగా అధ్యయనం చేస్తే తప్ప విషయాలు అర్ధంకావు. ఈ పరిస్థితుల్లో మిల్లర్లకు ఒక వెసులుబాటు ఉంటుంది. "మేమెక్కడా రైతుల నుంచి కొనుగోలు చేయలేదని" తప్పించుకోవచ్చు. ఎందుకంటే ప్రతీ సందర్భంలోనూ ఎవ్వరూ కాపలా ఉండరు కదా. కాబట్టి ఈ వంకతో ఒక్కమాట అనేసి దాటేసే ప్రయత్నం చేయవచ్చు. కానీ అది సాధ్యం కాదు. మిల్లు నిర్వహణకు సంబంధించిన తనిఖీలు చేస్తే గుట్టు బయటపడుతుంది. అంతే కాదు వీళ్ళు మళ్ళీ తరువాతి సంవత్సరం కూడా వ్యాపారం చేయాలి కదా. అప్పుడు గట్టి నిఘా ఉంటుంది. అందువల్ల కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఏం చేశారు ? ఆడేసి వినియోగదారులకు బియ్యంగా విక్రయించారా ? అసలు ఇది ఈనాటి పరిస్థితుల్లో సాధ్యపడేదేనా ? సాధ్యపడ్డా అందుకు నిబంధనలు అంగీకరిస్తాయా ? అవన్నీ కాదు గత రబి కస్టమ్‌రైస్‌మిల్లింగ్ కి సివిల్ సప్లయిస్ వారు సరుకు ఏ తేదీన పంపారు., వీళ్ళు ఆ కన్‌సైన్‌మెంట్‌ని ఎప్పుడు అప్పగించారు. ఈ రెండు ప్రశ్నలకు జవాబులు చాలు. గత ప్రభుత్వంలో గ్లోబల్ టెండర్ కి ఎవరూ ముందుకు రాకపోతే నాటి కెసిఆర్ సర్కార్ చిన్న వ్యాపారులకు, మిల్లర్లకు ఈ అవకాశం ఇవ్వడం, దీనిపై పోయిన ఏడాది అక్టోబర్-27న "ఈ"ఆక్షన్ పెడితే, కాంగ్రెస్ వాళ్ళు దానిపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయడం తెలిసిందే. ఈమార్గంలో రూ.500 కోట్ల నిధులను దారిమళ్ళించే ప్రయత్నం జరిగిందనేది అభియోగం.

### రేషన్ బియ్యం రీ సైక్లింగ్ :

ఇదిలా ఉండగా., ఈరెండు మండలాల్లో రేషన్ బియ్యాన్ని కొందరు దళారీలు పెద్దఎత్తున కొనుగోలు చేసి కొన్ని మిల్లులకు చీకటిదారిన సరఫరా చేస్తున్నట్లు ఆరోపణలున్నాయి. రాష్ట్ర మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి గత ఏడాది డిశెంబర్-25న హుజూర్‌నగర్‌లో ఇదే విషయమై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రేషన్ దుకాణాలనుంచి 75శాతానికి పైగా రీసైక్లింగ్ జరుగుతున్నట్లు మంత్రే స్వయంగా ఆరోపిస్తూ దురాగతాన్ని అడ్డుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ నేపధ్యంలో దమ్మపేట-అశ్వారావుపేట మండలాల్లోని కొందరు రైస్‌మిల్లర్లు బరితెగించి పిడిఎస్ బియ్యాన్ని బ్లాక్‌లో కాజేస్తున్నట్లు ఆరోపణలున్నాయి. ఎఎంసి కి 1శాతం టాక్స్ కట్టారా లేదా అని తెలుసుకునేందుకు, దమ్మపేట మార్కెటింగ్ కమిటీ కార్యదర్శి రామునాయక్‌ని వివరాలు కోరేందుకు ప్రయత్నించగా ఆయన ఫోన్‌లో అందుబాటులోకి రాలేదు.



# కేంద్ర ప్రభుత్వ పథకాలపై విస్తృత ప్రచారం

**- మోదీ నాయకత్వంలో మూడోసారి అధికారం**

**- ప్రతి పథకం ప్రజలదరికి చేరాలి**

**- చిమ్మపుడిలో ఉజ్వల గ్యాస్ పథకం**

**- బ్యాంకు అధికారులచే జన్‌ధన్ ఖాతాలు**

**- ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డులు జారీ**

**- కేంద్ర మంత్రి బి.యల్.వర్మ పిలుపు**

**రఘునాథపాలెం ప్రభాతవార్త, జనవరి :**





భారత సంకల్ప వికాస్ యాత్రను పురస్కరించుకొని కేంద్రంలోని నరేంద్రమోదీ నాయకత్వంలో చేపడుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలను చైతన్యపరచి విస్తృతంగా ప్రచారం చేయాలని కేంద్ర మంత్రి బి.యల్.వర్మ పిలుపునిచ్చారు. ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం చిమ్మపుడి గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద సంకల్ప యాత్రలో భాగంగా ఉజ్వల గ్యాస్ పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు అభివృద్ధి పనులు, ప్రతి పథకం ప్రజలందరికీ చేరాలని కోరారు. ప్రభుత్వం పథకాన్ని ప్రవేశపెట్టడం ఒక ఎత్తయితే దాన్ని ప్రజల ముంగిట్లోకి తీసుకువెళ్లాల్సిన ఆవశ్యకతను వివరించారు. అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాలు ఎట్టి పరిస్థితుల్లో కుంటు పడవద్దని అధికారులు సైతం సమర్ధవంతంగా అమలు చేయాలని సూచించారు. దేశ వ్యాప్తంగా ఉజ్వల పథకం కింద అర్హులైన లబ్దిదారులకు అందిస్తున్న తరహాలో చిమ్మపుడి గ్రామంలో కూడా శ్రీకారం చుట్టామని పేర్కొన్నారు. బ్యాంకు అధికారులచే జన్‌ధన్ ఖాతాలు అక్కడికక్కడే ఏర్పాటుచేసిన సభలో మంత్రి లాంచనంగా ప్రారంభించారు. అనంతరం ఆయుష్మాన్ భారత్ హెల్త్‌కార్డులను పంపిణీ చేశారు. ఈ గ్రామంలో డ్రోన్ పరికరాలతో వ్యవసాయ సాగుకు ఉపయోగించే యంత్రాలను వాటి వినియోగం గురించి మంత్రి సమక్షంలో అధికారులు క్షేత్రప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటుచేసిన మంత్రికి వైద్య ఆరోగ్యశాఖ అధికారులచే పరీక్షలు నిర్వహించారు. ప్రధాన మంత్రి సమృద్ధి యోజన ఆయుష్మాన్, భారత్ సురక్ష యోజన, జీవనజ్యోతి పథకాలపై వినియోగదారులకు, బ్యాంకు అధికారుల సమక్షంలో వాటి అమలు, తీరుతెన్నులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రచ్చబండ సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. కేంద్ర మంత్రి హోదాలో తొలిసారి మారుమూల చిమ్మపుడి గ్రామానికి చేరుకున్న బి.యల్. వర్మను అధికార యంత్రాంగం తోడ్కొని వెళ్లి స్వాగతించి పుష్పగుచ్చాలతో సన్మానించారు. ఈకార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సత్యప్రసాద్, ఆర్‌డివో గణేశ్, డిసివో విజయకుమారి, డియంహెచ్‌వో మాలతి, డిఆర్‌డివో విద్యాచందన, డియల్‌పివో పుల్లారావు, ఆర్‌డబ్ల్యూయస్ ఇఇ పుష్పలత, తాహశీల్దార్ లూథర్‌ఫ్రాన్సిస్, ఎంపివో శ్రీనివాసరెడ్డి, ఎడిఎ శ్రీనివాసరావు, సిడిపివో కవిత, ఎపివో పద్మయ్యానాయుడు, ఎఇలు ఆధిత్యరాజు, చిరంజీవి, శ్రీనివాస్, సర్పంచ్ గొర్రె కృష్ణవేణిశ్రీనివాసరావు, ఉపసర్పంచ్ గుత్తా వెంకటేశ్వర్లు, వైస్ ఎంపిపి గుత్తా రవి, మాజీ ఎంఎల్‌సి పొంగులేటి సుధాకర్‌రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ, కిసాన్‌మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్‌రెడ్డా తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు ట్రై సైకిల్స్ పంపిణీ

**-ఎన్నారై ఫౌండేషన్ కార్యాలయాన్ని సందర్శించిన ఎన్నారై వాసవి క్లబ్ ఆఫ్ అమెరికా సభ్యులు**



**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**

ముగ్గురు దివ్యాంగులకు డిస్ట్రిక్ట్ ఎన్నారై ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎన్నారై వాసవి(ఎన్నారై-విఏ) వారి చేతుల మీదుగా ముగ్గురికి వీల్ చైర్లను పంపిణీ చేశారు. ఎన్నారై ఫౌండేషన్ కార్యాలయాన్ని సందర్శించిన ఎన్నారై వాసవి క్లబ్ ఆఫ్ అమెరికా వారు ఖమ్మంలో ఎన్నారై-విఏ వారు రోటరీ క్లబ్‌లో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ, అందులో భాగంగా డిఎన్ఎఫ్ కార్యాలయం సందర్శిం చారు. ఎన్నారై ఫౌండేషన్ చేస్తున్న వివిధ కార్యక్రమాలను అందులోనూ అమెరికాలో తమ సహచర మిత్రులైన ఎన్నారై ఫౌండేషన్ వారు చేస్తున్న కార్యక్రమాలను అభినందిస్తూ వారు చేస్తున్న కార్యక్రమాలను కొనియాడారు. కార్యక్ర మంలో ఎన్నారై-విఏ సభ్యులతో పాటు ఎన్నారై ఫౌండేషన్ సభ్యులు బయ్యన బాబు రావు, బబో నాల రామకృష్ణ, బండి నాగేశ్వ రరా వు, పసు మర్తి రంగారావు, వేములపల్లి రాంబాబు పాల్గొన్నారు.

# జిల్లాకు దక్కిన అరుదైన గౌరవం

**అతి చిన్న వయస్సులో సైంటిస్టుగా ఎంపికైన నూతన కుమారి**

**కృషి, పట్టుదలతో డీఆర్డీవో ఉద్యోగం**

**గిరిజన జాతిలో పుట్టిన ఆణిముత్యం**



**ఖమ్మం విద్యావిభాగం,జనవరి 16, ప్రభాతవార్త :**
కృషి, పట్టుదల, ఆత్మ విశ్వాసం ఉంటే దేశంలో ఎంత పెద్ద ఉద్యోగమైనా సాధించవచ్చునని నిరూపించారు. ఖమ్మం జిల్లాకు చెందిన బానోతు నూతన కుమారి, అతి చిన్న వయస్సులో డీఆర్డీవో సైంటిస్ట్‌గా ఎంపికై శభాష్ అనిపించుకున్నారు.

**– గిరిజన జాతిలో పుట్టి....** ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం జుజ్జులరావుపేట, వాల్యాతండా గ్రామ నివాసి అయిన బానోతు శ్రీనివాస్, సుశీలకు 2001లో నూతన కుమారి జన్మించింది. ఈ సందర్భంగా తండ్రి శ్రీనివాస్ కాకతీయ యూనివర్సిటీలో సూపరింటెండెంట్ ఉద్యోగం వచ్చింది. తండ్రి ఉద్యోగరీత్యా గోదావరిఖనిలో సుమారు 10సంవత్సరాలు ఉన్నారు.

**– ఎస్‌టీపీసీలోనే చదువుకు పునాది**
ఎల్‌కెజీ నుంచి 6వ తరగతి వరకు ఎస్‌టీపీసీలో ఉన్నటువంటి సెయింట్ క్లేర్ హైస్కూల్లో చదువుకున్నారు. తర్వాత 7వ తరగతి నుంచి 10వ తరగతిలో 10/10జీపీఏ సాధించారు. ఇంటర్ హైదరాబాదులోని ఎన్ఆర్ఐ జూనియర్ కాలేజీలో చదివి 989మార్కులు సాధించారు. అదే సంవత్సరం జేఈఈ మెయిన్స్, అడ్వాన్స్‌లో ఎస్టీ కేటగిరిలో ఆల్ ఇండియా 547వ ర్యాంకు సాధించి ఔరా అనిపించారు. తర్వాత బీటెక్ ట్రిబుల్ ఈలో ఐఐటీ తిరుపతిలో 9.0జీపీఏ ఉత్తీర్ణత సాధించింది.

**– ఐఐటీ మద్రాసులో పీహెచ్‌డీ**
ప్రతిష్టాత్మకమైన గేట్ ఎగ్జామ్ రాసి అందులో ఉత్తమ స్కోరు సాధించడంతో ఐఐటీ మద్రాస్‌లో పీహెచ్‌డీ అడ్మిషన్ పొందింది. గత 2సంవత్సరాలుగా ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్‌లో కంట్రోల్: సిస్టంపై తన రీసర్చ్ కొనసాగిస్తూ ఉన్నది. ఈ క్రమంలోనే 2022లో డీఆర్డీవో న్యూఢిల్లీలో సైంటిస్ట్ ఉద్యోగం కోసం ప్రిపేర్ అయి మొత్తం దేశంలో గల 17 ఈసీఈ సైంటిస్ట్ పోస్టులలో ఒక పోస్టు సాదించి హైదరాబాద్‌లోని డీఆర్డీవోలో ఉద్యోగంలో చేరారు.

**– మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం స్ఫూర్తి**
ప్రఖ్యాతమైనటువంటి డీఆర్డీవో సైంటిస్టుగా ఉద్యోగం రావడానికి మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం తనకు స్ఫూర్తి అని నూతన కుమారి పేర్కొంది. అదే విధంగా డా॥ బిఆర్ అంబేద్కర్ మన దేశానికి చేసినట్వంటి సేవలను స్ఫూర్తిగా తీసుకొని తన వంతు దేశం కోసం ఎంతో కొంత చేయాలని తాను సైంటిస్ట్‌గా అయినట్లు పేర్కొన్నారు. ప్రధానంగా ఎస్ఎస్‌సీ స్కూల్ కరస్పాండెంట్ డా॥ ప్రవీణ్‌కుమార్, తన తండ్రి ఎంతో గైడెన్స్ ఇచ్చి తాను ఉన్నత చదువులు చదివే విధంగా ప్రోత్సహించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా తనకు చదువు చెప్పిన గురువులు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.






## టేకులపల్లి వెంకటేశ్వర గోశాలను సందర్శించిన ఎన్నారై మిత్ర బృందం

**ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త :**



వెంకటేశ్వర గోశాల టేకులపల్లి నందు కనుమ పండుగ కన్నులపండువగా జరిగింది. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని గోమాతలను, వృషభ ములను కడిగి శుభ్రం చేసి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా శ్రీవందిరి శ్రీనివాసరావు, వారి మిత్ర బృందం (ప్రవాస భారతీయ వాసవి సంఘం) ఎన్నారై వాసవి అసోసియేషన్ యూఎస్ఏ దేవకి వాసుదేవరావు ద్వారా గోశాల నిర్వాహకులు ఆరుట్ల శ్రీనివాసాచార్యులకు రూ.1లక్ష విరాళం అందజేస్తామని వాగ్దానం చేశారు. అదేవిధంగా గోశాలలో పనిచేసే వారికి దుస్తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ 106ఏ గవర్నర్ గుమ్మడవెల్లి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గోళ్ళ రాధాకృష్ణ, కోశాధికారి మాశెట్టి వరప్రసాద్, ఆఫీసర్లు కొదుమూరి జగన్నాథం, రాయల బసవేశ్వరరావు, కొత్తూరు రమేష్, కొదుమూరు శ్రీనివాసరావు, కొదుమూరు మోహన్‌రావు, తెలుకుంట్ల ధనుంజయ్, క్లబ్ సభ్యులు కేసా సత్యం, కేసా గురునాథం, బోనాల శ్రీసీతారామారావు, యముసారి శ్రీనివాసరావు, నూనె గోపాల్‌రావు, మల్లేష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన వాసవి క్లబ్ రోటరీ నగర్ కార్యవర్గ అధ్యక్షుడు సోమ శేషగిరిరావు, ప్రధాన కార్యదర్శి కల్వకుంట్ల హనుమంతరావు, కోశాధికారి తల్లాడ వినోద్‌కుమార్, తదితరులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## ఎమ్మెల్సీ ఎన్నికలకు ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోండి

**అదనపు కలెక్టర్ డి మధుసూదన్ నాయక్**

**ఖమ్మం,జనవరి 16, ప్రభాతవార్త :**
పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గానికి ఇప్పటికే ఓటరుగా నమోదైన ప్రతి ఒక్కరూ మరల ఫారం 18ల6 తాజాగా ధరఖాస్తు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ డి మధుసూదన్‌నాయక్ తెలిపారు. మంగళవారం నూతన కలెక్టరేట్ అదనపు కలెక్టర్ ఛాంబర్ నుండి ఎలక్టోరల్ అధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా ఓటరు నమోదుపై ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికలకు సంబంధించి ఓటరు జాబితా రూపొందించుటకు గాను 1-1-2020నాటికి పట్టభద్రులైన అభ్యర్థులు ఓటరుగా నమోదు అయ్యేందుకు ఫారం 18లో తాజాగా ధరఖాస్తు చేసుకోవాలన్నారు. తేది 6 ఫిబ్రవరి 2024వరకు ఫారం 18 ద్వారా దరఖాస్తుల స్వీకరణ ఉంటుందన్నారు. 24 ఫిబ్రవరి 2024న డ్రాఫ్ట్ ఎలక్టోరల్ ప్రచురణ ఉంటుందని ఆయన తెలిపారు.

## చర్మకారుల ఆధ్వర్యంలో పాలాభిషేకం



**మెగా లెదర్ పార్క్‌కు కృషి చేసిన ప్రభుత్వానికి అభివాదాలు**

**ఖమ్మం, జనవరి 16, ప్రభాతవార్త :**
రాష్ట్ర మాదిగ దర్మకారుల లెదర్ పరిశ్రమ భూముల లీడ్ క్యాప్ మెగా లెదర్ పార్క్‌కు కృషి చేసిన రాష్ట్ర కాంగ్రెస్ అధిష్టానం పెద్దలందరికీ ధన్యవాదాలు తెలియజేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి శ్రీనివాస్‌రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావుల చిత్రపటాలకు ఖమ్మం జిల్లా తెలంగాణ రాష్ట్ర మాదిగ దర్మకారుల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఇటికల లత, దర్మకారుల రాష్ట్ర అధ్యక్షురాలు మాట్లాడుతూ.... ఖమ్మం జిల్లా ముగ్గురు మంత్రులకు ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో దళితులకు ఎప్పుడు న్యాయం జరుగుతుందని, అదే విధంగా ఇప్పుడు వచ్చిన ప్రభుత్వం కూడా దళితుల పట్ల ప్రత్యేక శ్రద్ధ పెట్టి లెదర్ పార్క్‌ను మంజూరు చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు.
ఈ కార్యక్రమంలో కార్యదర్శి కందికట్ల ధనలక్ష్మీ, కుక్కల వెంకటరమణ, జిల్లా అధ్యక్షులు జిల్లా కార్యదర్శి చిలపాక రమణ, రమాదేవి, గరిక బాలమ్మ, కుక్కల వెంకమ్మ, సత్యవతి, గరిక సుగుణ, చర్మకారుల రాష్ట్ర అధ్యక్షుడు కూసపాటి శ్రీను, దొమ్మటి ఇమాన్యులు, రాష్ట్ర గౌరవాధ్యక్షులు పాల్గొన్నారు.

## శ్రీ అభయాంజనేయ స్వామిని దర్శించుకున్న భక్త జనం

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**
సంక్రాంతి పండుగను పురస్కరించుకుని భక్తులు దేవాలయాల్లో బారులు తీరారు. శ్రీరాంనగర్ రోడ్ నెం.9లో గల శ్రీ అభయ ఆంజనేయ దేవస్థానంలో భక్తులు భారీగా హాజరై విశేషమైనటువంటి అభిషేకములు, అలంకరణ, భక్తులు తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు. శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవస్థానం ఆవరణలో శివాలయ నిర్మాణానికి కమిటీ నిర్ణయం చేసుకుంది. ఆలయ నిర్మాణానికి భక్తులు సహకరించాలని ఆలయ కమిటీ కోరారు.

## గుంటూరు కారం సినిమాను సరిచేయాలి

**-విలన్‌లకు మార్క్స్, లెనిన్‌ల పేర్లు, మడత కుర్చీ పాటను తొలగించాలి : పీడీఎస్‌యూ**

**ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త :**



గుంటూరు కారం సినిమాలో విలన్‌లకు మార్క్స్, లెనిన్ పేర్లు, మడత కుర్చీ బూతు పాటను తొలగించాలని పీడీఎస్‌యూ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి మస్తాన్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. శ్రామికవర్గ నేతలు, మార్క్సిస్ట్ మహోపాధ్యాయుల పేర్లు పెట్టి సమాజానికి తప్పుడు అవగాహన కల్పించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, కారల్ మార్క్స్ ప్రపంచానికి కమ్యూనిజాన్ని పరిచయం చేసిన వ్యక్తి అని, శ్రామిక వర్గ సిద్ధాంతం దాస్ కాపిటల్ రచించి ప్రపంచ వ్యాప్తంగా శ్రామిక వర్గాన్ని విముక్తి చేయడానికి తన జీవితాన్ని ధారపోశాడని, అలాగే కామ్రేడ్ లెనిన్ మార్క్సిజంలో రష్యా దేశంలో విప్లవాన్ని విజయవంతం చేశాడని, అలాంటి మహనేతల పేర్లను గుంటూరు కారం సినిమాలో విలన్‌లకు పెట్టడం తీవ్రమైన అభ్యంతరకరం అని అన్నారు. అలాగే సినిమాలో మడత కుర్చీ బూతు పాటను పెట్టడాన్ని కూడా పీడీఎస్‌యూ ఖమ్మం జిల్లా కమిటీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని అన్నారు. సినిమా డైరెక్టర్ త్రివిక్రమ్, నిర్మాతలు, హీరో మహేష్‌బాబు బేషరతుగా క్షమాపణ చెప్పాలని, లేని పక్షంలో గుంటూరు కారం సినిమా ప్రదర్శిస్తున్న థియేటర్ల ముందు ఆందోళనలు చేపడతామని పేర్కొన్నారు.




## ఘనంగా తిప్పారెడ్డి ప్రధమ వర్ధంతి వేడుకలు

*అశ్వాపురం,జనవరి16,ప్రభాతవార్త.*



ప్రస్తుత మల్లెలమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను 1962వ సంవత్సరంలో తన స్వంత ఖర్చులతో పూరిపాకలో ప్రారంభించి వందలాదిమంది విద్యార్థులకు విద్యాబుద్దులు నేర్పి ప్రయోజకులుగా తీర్చిదిద్దిన పాఠశాల ప్రధమ ఉపాధ్యాయుడు స్వర్గీయ తిప్పారెడ్డి నారాయణరెడ్డి ప్రధమ వర్దంతి వేడుకలను సోమవారం మొండికుంటలోని ఆయన స్వగృహంలో కుటుంబసభ్యులు బంధువులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా స్వర్గీయ మాస్టారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.తమ తండ్రిగారి జ్ఞాపకార్దం మల్లెలమడుగు పాఠశాల అభివృద్ధికి తమవంతు సహాయ సహకారాలు అందిస్తామని ప్రవాస భారతీయుడు రాంరెడ్డి పూర్వ శ్రీవిద్య విద్యాసంస్థల కరస్పాండెంట్ విజయభాస్కర్‌రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో మొండికుంట సర్పంచ్ మర్రి మల్లారెడ్డి మాజీ ఎంపీపీ కొల్లు మల్లారెడ్డి జాలె జానకిరెడ్డి జాలె రామకృష్ణారెడ్డి ధైద నారాయణరెడ్డి కందాల వెంకటరెడ్డి బండారు రవీందర్‌రెడ్డి కందిమళ్ళ సత్తిరెడ్డి తునికేసి పిచ్చిరెడ్డి సూదిరెడ్డి గోపాలకృష్ణారెడ్డి గజ్జెల లక్ష్మారెడ్డి రణబోతుల వెంకటరెడ్డి రాంరెడ్డి యడవెల్లి రాంరెడ్డి తిప్పారెడ్డి శ్రీనివాసరెడ్డి దామోదర్‌రెడ్డి పిట్ట వెంకటరెడ్డి యుటిఎఫ్ నాయకులు సర్గం జనార్ధన్ బొల్లు ఐలయ్య మణుగూరు శ్రీ విజ్ఞాన్ పాఠశాల కరస్పాండెంట్ సామ సాంబశివరెడ్డి రవీంద్ర పబ్లిక్ స్కూల్ ప్రధానోపాధ్యాయుడు దొడ్డ రమేష్ స్వర్గీయ మాస్టారి సతీమణి సరోజన కుటుంబసభ్యులు బంధువులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికసంఘం క్యాలెండర్ ఆవిష్కరించిన పాయం

*అశ్వాపురం,జనవరి16,ప్రభాతవార్త.*



మండలపరిధిలోని మొండికుంట భవన నిర్మాణ కార్మికసంఘం నూతన క్యాలెండర్‌ను మంగళవారం పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు మణుగూరులోని క్యాంపు కార్యాలయంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా మొండికుంట భవన నిర్మాణ కార్మికసంఘం అధ్యక్షుడు సర్వ కృష్ణ కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఎమ్మెల్యేకు వివరించారు.సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు కార్మికులు తెలిపారు. సీపీఐ జిల్లా కార్యవర్గసభ్యులు కమటం వెంకటేశ్వరరావు ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వేల్పుల మల్లికార్జున్ సంఘం గౌరవ అధ్యక్షులు చుంచు వీరాలు ఉపాధ్యక్షుడు దారపు శ్రీను కార్యదర్శి పసుల ప్రభాకర్ రైటర్లు యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

# క్రీడల్లో గెలుపోటములను సమానంగా స్వీకరించాలి

*అశ్వాపురం,జనవరి16,ప్రభాతవార్త.*



క్రీడల్లో గెలుపోటములు సహజమని రెండింటిని సమానంగా స్వీకరించాలని పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. మండల పరిధిలోని కట్టంవారిగూడెంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు సోమవారం పాయం బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గెలిచినవారు అహంభావం ప్రదర్శించొద్దని ఓడినవారు అసంతృప్తి చెందొద్దని గెలుపోటములను హుందాగా స్వీకరించడమే క్రీడాకారుల లక్షణమని తెలిపారు.విన్నర్‌గా నిలిచిన కట్టంవారిగూడెం జట్టుకు 20వేల రూపాయలు,రన్నర్‌గా నిలిచిన అశ్వాపురం జట్టుకు15వేల రూపాయలు షీల్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నియోజకవర్గ నాయకులు పొడియం బాలరాజు చింతిర్యాలకాలనీ సర్పంచ్ పాయం భద్రయ్య మొండికుంట ఎంపీటీసీ కమటం నరేష్ మండలపరిషత్ కో ఆప్షన్‌సభ్యులు ఎస్‌కే ఖదీర్ కాంగ్రెస్ నాయకులు గాదె కేశవరెడ్డి ముత్తినేని వాసు క్రీడాకారులు క్రీడాభిమానులు పాల్గొన్నారు.

## పినపాక ఎమ్మెల్యే పాయంను కలిసిన భవన నిర్మాణ వర్కర్స్ యూనియన్ నాయకులు

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 16 :*



పినపాక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లును మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం(ప్రజాభవన్)లో అశ్వాపురం మండల భవన నిర్మాణ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో భవన కార్మిక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**క్యాలెండర్ ఆవిష్కరణ :**సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియా ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు మంగళవారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం(ప్రజాభవన్)లో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ముగ్గల పోటీలు

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 16 :*



మణుగూరు మండలం విప్పల సింగారం గ్రామంలో మంగళవారం వజ్జ నాగేశ్వరరావు జ్ఞాపకార్థం సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు హాజరై మాట్లాడారు. అందరూ కలిసి గ్రామస్తులు ముగ్గుల పోటీలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. తొలుత గ్రామస్తులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ముగ్గుల పోటీల్లోని విజేతలకు బహుమతులు అందజేశారు. గ్రామస్తులు, యూత్ సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పినపాక ఎమ్మెల్యే పాయంను కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 16 :*



పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును మంగళవారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం(ప్రజాభవన్)లో మణుగూరు మండలం అశోక్‌నగర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కూరపాటి సౌజన్య, నాగరాజు, సత్యనారాయణ, జీవరత్నం, అజీమ్, కృష్ణ, కమలహాసన్ తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాద బాధిత కుటుంబానికి సహాయం

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 16 :*



కరకగూడెం మండలం రఘునాధపాలెం గ్రామానికి చెందిన దొడ్డి సమ్మయ్య ఇళ్లు ఇటీవల విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో కాలిబూడిదైపోయి కుటుంబం అంత నిరాశ్రయులుగా మారారు. దీంతో సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీకే ఓసీ-2 డంపర్ మెయింటినెన్స్ కార్మికులు అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన దొడ్డి సమ్మయ్య కుటుంబానికి రూ.15వేలు, 25 కేజీలు బియ్యం మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో డీజీఎం రాజారావు, వై.రాంగోపాల్, రాంనర్సయ్య, జీవరత్నం, వెంకటరత్నం, నారాయణ, శ్రీనివాస్, అబ్దుల్ రవూఫ్, ఖాజుద్దీన్, నరేష్, నవీన్, సామాజిక కార్యకర్త కర్నే రవి పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పాయంను కలిసిన గణేష్‌రెడ్డి

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 16 :*



పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం (ప్రజాభవన్) లో మంగళవారం మణుగూరు మండల సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఐఎన్‌టీయూసీ నేత గణేష్‌రెడ్డి కలిసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్చరీ వంశీకి సన్మానం

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 16 :*



మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం(ప్రజాభవన్) నందు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు చేతుల మీదుగా కరకగూడెం మండల మొగిలితోగు గ్రామానికి చెందిన ఆర్చరీ క్రీడాకారుడు సీహెచ్ వంశీ ఇటీవల ఆర్చరీ క్రీడలో గోల్డ్‌మెడల్ సాధించిన సందర్భంగా మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎర్ర సురేష్, గొగ్గలి రవి, పూనెం భిక్షపతి, తోలెం అర్జున్ తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా ఇల్లెందులో సంక్రాంతి వేడుకలు..


## వాడవాడలా ఆకట్టుకున్న రంగవల్లులు...

*ఇల్లందు,అర్బన్,జనవరి, ప్రబాతవార్త16:*

సంస్కృతి.సాంప్రదాయలకు అద్దంపట్టె సంక్రాంతి సంబరాలు ఇల్లందు, పట్టనం,మండలంలో అత్యంత ఘనంగా సాగాయి.సంక్రాంతి పండుగలోప్రదాన భూమికైన ముగ్గులు,పతంగుల వేడకలు ఉత్సహంగ ఉల్లాసంగ సాగాయి.ఏ వీధులు చూసిన ఇంద్రధన్సును తలపించే విధంగ ప్రతి ఇంటింటిముందు రంగవళ్ళులతో నిండపోయ్యాయి. అడపడుచులు











తెల్లవారుజామున్నే నిద్రలేచి పోటాపోటీగా ముగ్గులు వేసారు.అనంతరం అ ముగ్గుల నడుమ గొబ్బమ్మలు,రేగుపండ్లు పెట్టి మురిసిపోయ్యారు.ఇదిఇలా ఉండగా పతంగులతో యువత సందడి చేసింది.ఇక కొత్తగా పెళ్లైన అల్లుళ్ళకు అత్తగారు చేసేమర్యాదలు అంతాఇంతకాదు.ఇదిఇలా ఉండగ సంక్రాంతి సందర్భంగ వాసవీక్లబ్ అధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుపోటీల్లో గెలుపొందిన వారికి నిర్వహకులుబహుమతులను ప్రధానం చేసారు.పండగ రోజు ఈ క్లబ్ అధ్వర్యంలో పిల్లలకు ఉచితంగ పతంగులు,దారం,బిక్కెట్లు పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో పుల్లురు సతీష్,ఆర్వపల్లి రాధాకృష్ణ,మధు,చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కామేపల్లిలో వైభవంగా సంక్రాంతి వేడుకలు

*కామేపల్లి, జనవరి 16 ప్రభాతవార్త :*

కామేపల్లి మండలంలో సంక్రాంతి వేడుకలను ప్రజలు అత్యంత భక్తిశ్రద్దలతో, ఆనందోత్సవాలతో జరుపుకున్నారు.నూతన సంవత్సరంలో ప్రప్రథమంగా సంక్రాంతి పర్వదినం రావడంతో కోలాహలంగా వేడుకలను జరుపుకోవడం జరిగింది.పర్వదినాన్ని పురస్కరించుకుని వేకువజామున నిద్రలేచి తలంటు స్నానాలు చేసి నూతన దుస్తులు ధరించి వివిధ ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.మహిళలు తమ ఇంటిముందు రంగురంగులతో కూడిన రంగవల్లులు వేసి అందంగా అలంకరించి పండుగ శోభను సంతరింపజేశారు.ఇక చిన్నారులు గాలిపటాలను ఆకాశంలోకి ఎగురవేసి ఆనందాన్ని ఆత్మీయంగా పంచుకున్నారు.భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను ప్రజలు గత ఏడాదికంటే ఈ ఏడాది ఘనంగా జరుపుకోవడం జరిగింది.ధరల పెరుగుదల ఉన్నప్పటికి దాని ప్రభావం పండుగపై అంతగా పడలేదు.ఆలయాలలో పూజలు నిర్వహించారు.పింజరమడుగు,మద్దులపల్లి గ్రామాలలో డివైఎఫ్ఐ,మహిళా సంఘం ఆధ్వర్యంలో పోటీలను నిర్వహించారు.విజేతలకు బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,గ్రామ పెద్దలు,రాజకీయ పక్షాల శ్రేణులు,డివైఎఫ్ఐ,మహిళా సంఘం శ్రేణులు పాల్గొన్నారు.

## సంస్కృతి సాంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించాలి



*గార్ల, జనవరి16 ప్రభాతవార్త:*

మన సంస్కృతి సాంప్రదాయాలను వదిలివేయకుండా కాపాడుకుంటు భవిష్యత్ తరాలకు అందించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని మేజర్పంచాయితీ సర్పంచ్ అజ్మీర బన్సిలాల్, వైస్ఎంపిపి కట్టెబోయిన శ్రీనివాస్, సిపిఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్, అన్నారు. సంక్రాంతి పండుగ సందర్బంగా మండలకేంద్రంలో డివైఎఫ్ఐ, ఐద్వ ఆద్వర్యంలో మహిళలు, యువతులకు నిర్వహించిన ముగ్గుల పోటీలను ఎస్సై ఎన్. జీనత్కుమార్ ప్రారంభించారు. ఈసందర్బంగా పోటీలలో ప్రధమ స్ధానంలో గన్నెబోయిన సంధ్య, ద్వితీయ స్ధానంలో ఎండి నస్రీన్, తృతీయ స్ధానంలో వి.సంధ్యరాణి, నాల్గవస్ధానంలో కె.అలివేలు, బహుమతులు, పాల్గొన్న ప్రతిమహిళలకు ప్రోత్సాహక బహుమతులు వారి చేతుల మీదుగా అందించారు. అనంతరం వారు మాట్లాడుతు గ్రామాలలో మన సంస్కృతిని, సంప్రదాయాలను పండుగల విశిష్టతలను గుర్తు చేయడానికి, మహిళలలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడానికి ముగ్గుల పోటీలను నిర్వహించడం ఎంతో అభినందనీమైన కార్యక్రమమని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలలో పాల్గొనడానికి మహిళలు ముందుకు రావాలని, తమ నైపుణ్యాలను వెలికితీయాలని సూచించారు. అలవాల సత్యవతి అద్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఉపసర్పంచ్ కందునూరి ఉమామహేశ్వరావు, పోలీస్హెడ్కానిస్టేబుల్ బాలకృష్ణ, ఐద్వ మండల అద్యక్షురాలు మల్లెల నాగమణి, డివైఎప్ఐ మండల కార్యదర్శి వంగూరి కొండయ్య, మాజీసర్పంచ్, బిఆర్ఎస్ మండల అద్యక్షులు గంగావత్ లక్ష్మణ్నాయక్, వివిధ సంఘాల నాయకులు నాగేశ్వరావు, శ్రీనివాస్, యాకూబ్పాష, లోకేష్, మహేష్, మౌనిక, రాజేష్, లక్ష్మీ, నాగమణి, సుజాత, పవన్, మాజీ నాయకులు అలవాల రామకృష్ణ, తాళ్ళూరి కొండల్, నాగేశ్వరావు, తదితరులున్నారు.



# సమాజంలో ప్రాణదాతలుగా నిలుస్తున్న రెడ్‌స్టార్ డోనర్స్ క్లబ్

*గార్ల, జనవరి16 ప్రభాతవార్త:*



ఆసుపత్రులలో అనారోగ్యంతో కొట్టుమిట్టాడుతు అత్యవసర సమయాల్లో ఉన్న రోగుల సమాచారం అందిన వెంటనే రక్తదానం చేసి సమాజంలో రెడ్స్టార్ బ్లడ్ డోనర్స్ క్లబ్ ప్రాణదాతలుగా నిలుస్తున్నందుకు సమాజం గర్వంచదగ్గదని, అభినందనీయమని మేజర్పంచాయితీ సర్పంచ్ అజ్మీర బన్సిలాల్, వైస్ఎంపిపి కట్టెబోయిన శ్రీనివాస్, సిపిఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్, బిఆర్ఎస్ మండల అద్యక్షులు, సొసైటి ఉపాద్యక్షులు గంగావత్ లక్ష్మణ్నాయక్ అన్నారు. రెడ్స్టార్ బ్లడ్ డోనర్ ్స నాల్గవ వార్షికోత్సవాన్ని పురష్కరించుకొని మండలకేంద్రంలో రెడ్స్టార్ బ్లడ్ డోనర్స్ క్లబ్ ఆద్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన వార్షికోత్సవ కార్యక్రమంలో వారు ముఖ్య అతిధులుగా పాల్గొని కేక్ను కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతు కులాలు, మతాలు తారతమ్యం లేకుండా ప్రాణాపాయ స్ధితిలో ఉన్న ప్రతిఒక్కరికి మేమున్నామని ముందుకు వచ్చి రక్తాన్ని అందించి ప్రాణాలను నిలబెట్టి కుటుంబాలకు బరోసా అందించడం కమిటి సభ్యులు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. రాష్ట్రంలో నలుమూలలకు విస్తరించి తమ సేవలు అందిస్తు వారికి ప్రత్యక్ష దైవాలుగా హృదయాల్లో నిలుస్తున్నారని సూచించారు. ఇదే స్పూర్తిగా భవిష్యత్లో మరింత సేవా కార్యక్రమాలను పెంచుకుంటు ముందుకు పోవాలని పిలుపునిచ్చారు. సమాజ అభివృద్ధికి, సేవా కార్యక్రమాల్లో, రక్తదానకార్యక్రమాలలో యువత ముందుకు రావాలని సూచించారు. క్లబ్ కన్వీనర్ చింత కొండల్రావు, కో కన్వీనర్ వంగూరి ప్రణయ్ కృష్ణ,లు మాట్లాడుతు గత నాలుగు సంవత్సరాల నుండి ఇప్పటి వరకు 540మంది రోగులకు రక్తదానం చేశారని, రక్తదానం చేసేందుకు యువత స్వచ్చందంగా ముందుకు రావాలని, దాతల సహకారంతో క్లబ్ సేవలు మరింత విస్తరించేందుకు కృషి చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో పోలీస్ హెడ్కానిస్టేబుల్ బాలకృష్ణ, ఉపసర్పంచ్ కందునూరి ఉమామహేశ్వరావు, వివిధ సంఘాల నాయకులు బి.నాగేశ్వరావు, రాజశేఖర్, శ్రీనివాస్, మహేష్, లోకేష్, డోనర్స్ కమిటి సభ్యులు కె.నరేష్, డప్పుశ్రీను, వి.మహేష్, కె.రాంబాబు, వి.రణదీర్, సాయికుమార్, రాజేష్, నాగమణి, చింతమౌనిక, అఖిల, తరులున్నారు.

## తమ నైపుణాలను పెంపొందించుకోవాలి


*గార్ల, జనవరి16 ప్రభాతవార్త:*

గ్రామాలలో నిర్వహించే పోటితత్వ కార్యక్రమాలలో మహిళలు పాల్గొని తమ నైపున్యాలను సృజనాత్మకతను పెంపొందించుకోవాలని భారతీయ జనతాపార్టి నాయకురాలు, సీతంపేట ఎంపిటిసి గుండెబోయిన నాగమణి అన్నారు. సంక్రాంతి పండుగ సందర్బంగా ఎంపిటిసి నాగమణి ఆద్వర్యంలో గ్రామంలో మహిళలకు ముగ్గుల, డ్యాన్స్ పోటీలను నిర్వహించడం జరిగింది. ఈసందర్బంగా ఎంపిటిసి నాగమణి మాట్లాడుతు మహిళలలో సృజనాత్మకతను వెలికితీసి అన్నిరంగాలలో నిలదొక్కగలమని ఆత్మవిశ్వాసం పెంపొందించడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దొహదపడుతాయని సూచించారు. మహిళలను ప్రోత్సహించడానికి పలు కార్యక్రమాలు నిర్వహించాలని, మహిళలు ఇలాంటి పోటి కార్యక్రమాలలో పాల్గొని తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని కోరారు. అనంతరం పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈకార్యక్రమంలో వార్డుసభ్యులు గండు శ్రీనివాస్గౌడ్, ఆర్ఐ కబ్బాకుల రమేష్దొర, మొకాళ్ళశ్రీను దొర, జబ్బు వీరస్వామి,దొర, ఎద్దు నాగేష్ ముదిరాజ్, జక్కుల రమేష్ యాదవ్, వాసం వినోద్దొర, పెనక దుర్గారావు దొర, గ్రామయూత్, తదితరులున్నారు.

# గ్రామాల్లో సంక్రాంతి శోభ!!

అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త

ఇంటి ముంగిట ముత్యాల ముగ్గులు.. గొబ్బెమ్మల అలంకరణలు, పూల తోరణాల సొయగాలు... నోరూరించే పిండి వంటలు, కొత్త జంటలు, బంధుమిత్రుల సందడులు ఇలా ప్రతీ ఇంటి నూతన సంక్రాంతి శోభ సంతరించుకుంది. సుఖ సంతోషాలనిచ్చే సంక్రాంతి, కమ్మని అనుభూతులను మిగిల్చే కనుమ ఇలా పండుగను ప్రజలు ముచ్చటగా జరుపుకున్నారు. ఇంటిల్లిపాదికి ఆనందాన్ని తెచ్చిపెట్టే ఈ సంక్రాంతి ఈ ఏడాది సరికొత్త కాంతులను, సంతోషాలను చిన్న, పెద్ద తేడా లేకుండా పండుగ కళ ఏర్పడింది. మహిళలు, యువత ఇంటి ఆవరణలో ఆకర్షనీయమైన రంగులతో ముగ్గులు వేస్తూ ఆకర్షించారు. యువత నూతనోత్సాహంతో



పండుగ వేడుకలను ఘనంగా జరుపుకుంది. చిన్నారులు పతంగులు ఏగురవేస్తూ సందడి చేశారు. సంక్రాంతి అంటే గుర్తుకు వచ్చే కోడిపందేలు మన ప్రాంతంలో జరగక పోవడంతో సరిహద్దులోని ఆంధ్రాలో జరుగుతున్న ప్రాంతాలకు వెళ్ళి కోడిపందేల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. అశ్వారావుపేటతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో ఇళ్ళు బంధువులతో, మిత్రులతో ఎక్కడ చూసిన కళకళలాడాయి. దీంతో సంక్రాంతి శోభ సంతరించుకుంది. అంతే కాకుండా సరిహద్దు ఆంధ్రాప్రాంతంలో కోడిపందాలు జరుగుతున్న నేపథ్యంలో ఈ ప్రాంత యువకులు భారీగా ఆంధ్రాకు తరలివెళ్ళారు.

# విద్యావలెంటీర్‌లకు పెండింగ్ జీతాలు విడుదల చేయాలి

## ఉప ముఖ్యమంత్రి భట్టి, ఎమ్మెల్యే జారెలు వినతులు

అశ్వారావుపేట టౌన్, ప్రభాతవార్త:

విద్యావలెంటీర్‌లకు చెల్లించాల్సిన పెండింగ్ జీతాలు విడుదల చేయాలని కోరుతూ మంగళవారం మండలంలోని విద్యావలెంటీర్‌లు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణలను కలుసుకొని వినతిపత్రాలను సమర్పించారు. జిల్లాలో చిన్నపాటి గౌరవ వేతనం తీసుకుంటూ విద్యావలెంటీర్‌లుగా కొనసాగుతున్న మాకు



కోవిడ్ నేపథ్యంలో 2020 మార్చిలో విధుల నుండి నిలిపివేయగా మాకు 3 నెలలకు సంబంధించిన జీతాలు రావల్సి ఉందని అన్నారు. పెండింగ్ వేతనం కోసం గత



ప్రభుత్వాన్ని ఎన్నిమార్లు అడిగినా పట్టించుకోలేదని వాపోయారు. మమ్ములను రెన్యువల్ చేయాలని, పెండింగ్ జీతాలు విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కె భావన, అశోక్, చిరంజీవి, శ్రీనివాస్, అనిల్, వినోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు పిండివంటలు అందజేసిన డిహెచ్‌పి

## -ఇంటింటా శ్రీరామ సంక్రాంతి

మహబూబాబాద్‌నెహ్రూసెంటర్,జనవరి16,ప్రభాతవార్త

పేదల సేవయే పరమాత్మ సేవ అని దళిత హిందుపరిషత్ కార్యనిర్వహక్ గొరై చిట్టిబాబు అన్నారు. మంగళవారం మున్సిపాలిటి పరిధిలోని ఈదులపూసపల్లి, అనంతాద్రి రోడ్‌లో ఉన్న నిరాశ్రయులకు డిహెచ్‌పి ఆధ్వర్యంలో శ్రీరామసంక్రాంతి నిర్వహించి పేదలకు పిండివంటలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మిక సేవలు తెలియక పండుగ జరుపుకునే స్తోమతలేని



అట్టడుగు వర్గాల్లో ధార్మిక భావాలు నింపడం కోసం దళిత హిందుపరిషత్ కృషి చేస్తుందన్నారు. రోజురోజుకు దిగజారుతున్న మానవీయ విలువల పరిరక్షణ కోసం, ప్రజల్లో భక్తిభావం పెంపొందించవలెసి దైవ కార్యాలయాలకు దగ్గర కావాల్సిన అవసరం ఉందన్నారు. పండుగ పూట మేమున్నామని కొందరికైనా భరోసా ఇచ్చి డిహెచ్‌పి సంస్థ కుటుంబాల్లో చేసుకున్న పిండివంటలు దీనులకు ఆహారంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో దళితహిందు పరిషత్ జిల్లా అధ్యక్షురాలు ఇరుకుల్ల లక్ష్మి, ఇసంపెల్లి సాయికుమార్, నెమ్మది భారతమ్మ, కుక్కెముడి సాయిలమ్మ, అన్నెవర్తి రమ్య, పుచ్చకాయల రాజమ్మ, ఉపేంద్రమ్మ, గౌరారపు వెంకటమ్మ, పూజిత పాల్గొన్నారు.

# స్ఫూర్తిదాయక కార్యక్రమాలతో నేనుసైతం పయనం

## -క్యాంపు కార్యాలయంలో క్యాలెండర్ ఆవిష్కరించిన ఎంపి కవిత

మహబూబాబాద్ నెహ్రూసెంటర్,జనవరి16,ప్రభాతవార్త

పర్యావరణ పరిరక్షణ, పరిసరాల పరిశుభ్రత, ఆరోగ్యాలపై ప్రజలలో అవగాహన కల్పించాలనే లక్ష్యంతో నేనుసైతం స్వచ్ఛంద సేవాసంస్థ స్పూర్తిదా యక ప్రయాణం చేస్తుందని మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యురాలు మాలోతు కవిత అన్నారు. నేనుసైతం సంస్థ బాధ్యులు రూపొందించిన 2024నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ భావితరాలకు బతికున్న భూమిని బహుమతిగా ఇవ్వాలనే చైతన్యాన్ని ప్రజల్లో



నింపుతూ నేనుసైతం బాధ్యులు గత కొన్ని సంవత్సరాలుగా అకుంఠిత దీక్షతో ముందుకు సాగుతున్నారన్నారని కొనియాడారు. నేనుసైతం సంస్థ నిర్వహకులను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకొని ప్రకృతమ్మకు తమవంతు కొంతైనా సేవ చేయాలని ఆమె పిలుపునిచ్చారు. నేనుసైతం రూపొందించిన క్యాలెండర్ ఆకర్షణీయవంతంగా ఉందన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో నిర్వహించాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పికోఆప్షన్ సభ్యుడు షేక్ మహబూబ్‌పాషా, బి ఆర్ ఎస్ మండల నాయకుడు వల్లా రామచంద్రారెడ్డి, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు మహ్మద్ సుభాని, ప్రధాన కార్యదర్శి మహ్మద్ సలీములు పాల్గొన్నారు.

# అశ్వారావుపేట వార్త



## నేడే మండల సర్వసభ్య సమావేశం

మరిపెడ,జనవరి16,ప్రభాతవార్త

మరిపెడ మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపిపి గుగులోతు అరుణ రాంబాబు అధ్యక్షతన ఈ నెల 17న ఉదయం 10.30గంటలకు స్థానిక ఎంపిపి కార్యాలయంలో సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపిడివో కేలోతు ధన్‌సింగ్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మూడు నెలలకు ఒకసారి జరిగే సర్వసభ్య సమావేశానికి అధికారులు తమ ప్రగతి నివేదికలతో తప్పనిసరిగా సకాలంలో హాజరుకావాలని తెలిపారు. ఈ సమావేశానికి డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్ హాజరవుతారని తెలిపారు.

## మైనార్టీ పాఠశాల,కళాశాలల్లో ప్రవేశాలకు ధరఖాస్తుల ఆహ్వానం

మహబూబాబాద్,జనవరి16,ప్రభాతవార్త

జిల్లాలో మైనార్టీ గురుకుల పాఠశాల, కళాశాలల్లో 2024-25సంవత్సరానికి ప్రవేశాలకు ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనార్టీ అధికారి శ్రీనివాస్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలో గల 5మైనార్టీ గురుకుల పాఠశాల, కళాశాలల్లో 2024-25 విద్యా సంవత్సరానికి గాను 5నుండి 8వ తరగతిలో ప్రవేశానికి అర్హతగల విద్యార్థులు ఈ నెల 18నుండి ఫిబ్రవరి 6వ తేదీ వరకు ధరఖాస్తు చేసుకోవచ్చని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. పూర్తి వివరాలకు 9885983942/7396691373 నెంబర్లను గాని లేదా దగ్గరిలోని ఇతర మైనార్టీ గురుకుల పాఠశాల,కళాశాల ప్రిన్సిపల్‌ను సంప్రదించాలని సూచించారు.

## పేదల గుడిసెలకు పట్టాలు ఇవ్వాలి



మహబూబాబాద్ నెహ్రూసెంటర్,జనవరి16,ప్రభాతవార్త

మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలో ఆర్టీగార్డెన్ వెనుకభాగంలో 287, 255/1, 551 సర్వే నెంబర్‌లు గల భూమిలో పేదలు వేసుకున్న గుడిసెలకు పట్టాలు ఇవ్వాలని గౌతమబుద్ధ కాలని అధ్యక్షుడు, ఎమ్మార్పిఎస్ నాయకులు సూరుగు ఐలయ్య ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పేదలు వేసుకున్న గుడిసెలలో పట్టాలు ఇచ్చి ఇల్లు నిర్మించి ఇవ్వాలన్నారు. అధికారంలో ఉన్న పార్టీ పెద్దలు, నాయకులు పేదల కష్టాలను గుర్తించి వారిపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గంధం శ్రీరాములు, నెర్పుల ఉప్పలయ్య, వట్టం వీరభద్రం, పరికి సహదేవ, రమ, రాజేశ్వరి, భూపతిరావు, ప్రమీల, రత్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ సాంప్రదాయాలను కాపాడే బాధ్యత అందరిది

మరిపెడ,జనవరి16,ప్రభాతవార్త

గ్రామీణ సంస్కృతి సాంప్రదాయాలతోపాటు గ్రామీణ కళను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని సామాజిక ఉద్యమకారులు, సీనియర్ పాత్రికేయులు జిన్న లచ్చయ్య అన్నారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని మంగళవారం అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు సీనియర్ విభాగంలో తమ కళలతోపాటు నైపుణ్యతను ప్రదర్శించి ముగ్గులు వేసిన వారికి బహుమతులు అందజేయడం జరిగింది. జడ్జిగా వ్యవహరించిన జిన్న లచ్చయ్య మాట్లాడుతూ గ్రామంలో గత అనేక సంవత్సరాలుగా సాంప్రదాయబద్ధంగా నిర్వహిస్తున్న క్రీడలకు ఈయేడాది ఒంటికొమ్ము యుగంధర్‌రెడ్డి ఆర్థిక సహాయాన్ని అందించినట్లు తెలిపారు. సీనియర్ విభాగంలో జినక సౌజన్య ప్రథమ బహుమతి, జినక సంధ్య ద్వితీయ బహుమతి, తృతీయ బహుమతి ఆడేపు మల్లేశ్వరికి అందజేశారు.

# ఉసిరికాయలపల్లిలో ముగ్గుల పోటీలు

## పర్సా ట్రస్ట్ దంపతులచే బహుమతులు పంపిణీ

**కారేపల్లి, జనవరి 16, (ప్రభాతవార్త) :** సింగరేణి మండలం ఉసిరికాయలపల్లి గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా







మంగళవారం మదర్‌తెరిసా యూత్ కమిటీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించగా పర్సా ట్రస్ట్ సహకారంతో గెలుపొందిన మహిళలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన 110 మంది మహిళలు ఎంతో ఉత్సాహంగా ముగ్గుల పోటీలలో పాల్గొన్నారు. మన సాంప్రదాయ సంస్కృతిని ప్రతిభింబించేలా రంగవల్లులు వేయడంతో పాటు జాతీయ స్ఫూర్తిని పెంపొందించే సందేశాలను తెలిపే ముగ్గులు వేశారు. పర్సా అనంతరామయ్య ట్రస్ట్ చైర్మన్ దంపతులు పర్సా పట్టాభిరామారావు, విజయలక్ష్మీలు ముగ్గులను పరిశీలించారు. ఈ సదర్భంగా పర్సా పట్టాభి రామారావు మాట్లాడుతూ.... అనాధిగా వస్తున్న సంక్రాంతి పర్వదినాన మన సంస్కృతి సాంప్రదాయాలు ముందు తరాలకు గుర్తుండిపోయే విధంగా ఈ పోటీలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. పండుగ సందర్భంలో మహిళలు పాల్గొనడం ప్రాధాన్యత సంతరించుకుందన్నారు. ఈ పోటీలలో మూడు జాన్‌శ్రీ ప్రథమ బహుమతి గెలుపొందగా, ఇస్లావత్ సౌందర్య ద్వితీయ బహుమతి, భూక్యా కావేరి, భూక్యా వసుందరలు తృతీయ బహుమతులు సాధించారు. ఈ పోటీలలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కన్సోలేషన్ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో లకావత్ రాందాస్, లకావత్ మోహన్, లకావత్ రాందాస్, భూక్యా రాజేష్, లకావత్ చంద్రశేఖర్, భూక్యా పృథ్వి, భూక్యా రాజు, శశికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విశ్వనాథపల్లిలో ముగిసిన కబడ్డీ పోటీలు

**కారేపల్లి,జనవరి 16, (ప్రభాతవార్త) :** సింగరేణి మండలం విశ్వనాథపల్లి గ్రామ పంచాయితీలో సంక్రాంతి పండుగ సందర్భంగా కబడ్డీ పోటీలు నిర్వహించారు. ఈ కబడ్డీ పోటీలకు బెల్ కంపెనీసీనియర్ మేనేజర్ గుగులోత్ రవి సహకారంతో ఏర్పాటు చేశారు. ఈ పోటీలను బీసీ సెల్ మండల నాయకులు కణతాల ఉపేందర్‌కుమార్, నాగరాజు, పూనమ్ నాగయ్యలు నిర్వహించారు. ముగింపు సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ఎస్‌కె సైదులు మాట్లాడుతూ.... గ్రామీణ ప్రాంతాల్లో కబడ్డీ ఆటకు ఎంతో ప్రాధాన్యత సంతరించుకుందన్నారు. యువకులలో





ఉత్సాహం ధైర్యం నెలకొల్పేందుకు ఈ ఆటలు ఉపయోగపడతాయన్నారు. గెలుపొందిన జట్టుకు మొదటి బహుమతిగా రూ. 5వేలు ద్వితీయ బహుమతి, 2వ బహుమతి రూ. 2,500లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ వడ్డే అజయ్‌బాబు, సర్పంచ్ ఇందిరాజ్యోతి, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంగళం పుల్లాచారి, రిటైర్డ్ వెటర్నరీ డా॥ సురభి నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

# సందడి చేసిన సకుటుంబ సమేత గ్రూప్

## 30 కుటుంబాల సమ్మేళనం

**కారేపల్లి,జనవరి 16, (ప్రభాతవార్త) :** ప్రతి సంవత్సరంలాగే ఈ ఏడాది సైతం సకుటుంబ సమేత వాట్సప్ గ్రూప్ సభ్యులు విశ్వనాథపల్లి గ్రామాన్ని వేదికగా చేసుకొని





సందడి చేశారు. 3రోజుల పాటు గ్రూపు సభ్యులు ఆట, పాటలు, పొలాలు, చేనుల సందర్శనలతో గడిపారు. 60మంది గ్రూపు సభ్యులు కలిసి ఏర్పడి గ్రూపులో హైదరాబాద్, ఖమ్మం, కారేపల్లి మండలాలకు చెందిన వివిధ రంగాల్లో స్థిరపడి ఉన్నారు. విశ్వనాథపల్లిలో మహిళలకు నిర్వహించిన ముగ్గుల పోటీలలో విజేతలకు ప్రముఖ వ్యాపార వేత్త కోనేరు రాహుల్ చౌదరి, హనిత దంపతులు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మకమిటీ మాజీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, ఎంపీటీసీ వడ్డే అజయ్‌బాబు, ఆదర్శరైతు వల్లభినేని ప్రభాకర్‌రావు, ఐటీ క్యారిడర్ హాస్టల్స్ కార్యదర్శి తాతా కరుణాకర్, అనిత, ప్రముఖులు చంటి, రాజ్యం, వడ్డే వెంకటేశ్వరరావు, పద్మావతి, ఖమ్మం హాస్టల్స్ అసోసియేషన్ నాయకుల నల్లమోతు వెంకటేశ్వర్లు, దమ్మాలపాటి ప్రభాకర్, బీఆర్ఎస్ యూత్ జిల్లా నాయకులు ముత్యాల వెంకటప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్య రాముని అక్షింతలకు జాస్తిపల్లిలో ఊరేగింపు

**కామేపల్లి, జనవరి 14 (ప్రభాతవార్త):** అయోధ్య శ్రీరాముని అక్షింతలను కామేపల్లి మండలం జాస్తిపల్లి గ్రామ కమిటి ఆధ్వర్యంలో ఆదివారం సాంప్రదాయ బద్ధంగా భక్తి శ్రద్ధలతో స్థానిక ఆలయంకు తీసుక రావడం జరిగింది. ఊరేగింపుగా అక్షింతలను



తీసుకరావడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటి, భక్తులు, గ్రామ స్తులు, ఈ ఊరేగింపులో పాల్గొన్నారు. అట్టి అక్షింతలను ఇంటింటికి కమిటి ఆధ్వర్యంలో పంపిణీ చేయనున్నారు.




## ఉత్సాహంగా జరిగిన యూత్ క్రికెట్ పోటీలు



**కారేపల్లి,జనవరి 16, (ప్రభాతవార్త) :** కారేపల్లి యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన మూడు రోజుల గ్రామస్థాయి క్రికెట్ పోటీల్లో కారేపల్లి ధోని థండర్స్ విజేతగా నిలిచింది. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఏర్పాటు చేసిన ఈ క్రికెట్ పోటీలను యువత ఆసాంతం ఆస్వాదించారు. ద్వితీయ బహుమతి అంబేద్కర్ నగర్, 3వ బహుమతి బీసీ కాలనీ, 4వ బహుమతి భారతనగర్ కాలనీ, 5వ బహుమతి రైల్వే క్వార్టర్స్, 6వ బహుమతి వర్తక సంఘం జట్లు విజేతలుగా నిలిచాయి. మొదటి బహుమతి రూ. 6వేలతో పాటు షీల్డ్, 2వ బహుమతి రూ. 5వేలు షీల్డ్, 3వ బహుమతి రూ. 4వేలు షీల్డ్, 4వ బహుమతి రూ. 3వేలు షీల్డ్, 5వ బహుమతి రూ. 2వేలు షీల్డ్, 6వ బహుమతి రూ. వెయ్యి షీల్డ్ బహుమతులను కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు మేదరి ప్రతాప్, బీఆర్ఎస్ నాయకులు చెవుల చందు, సీహెచ్ రవీందర్, బీఆర్ఎస్ యూత్ నాయకులు జూపల్లి రాముల చేతుల మీదుగా అందజేశారు. ఈ క్రీడల్లో ఎటువంటి ఆటంకాలు తలెత్తకుండా జాగ్రత్తలు పాటిస్తూ ఈ క్రీడా పోటీలు విజయవంతంగా పూర్తి చేశారు.

## మాణక్యారంలో ముగ్గుల పోటీలు



**కారేపల్లి, జనవరి 16, (ప్రభాతవార్త) :** సంక్రాంతి పండుగ సంబురాల్లో భాగంగా సింగరేణి మండల మాణిక్యారం గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాణిక్యారం గుడితండా, రూప్లాతండా, మాణిక్యారంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. బుధవారం విజేతలకు బహుమతులు పంపిణీ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యడ్లపల్లి సంతోష్ మాట్లాడుతూ.... సంక్రాంతి ప్రతీ ఒక్కరి జీవితంలో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. నూతన సంవత్సరం మొదటి పండుగ నూతన ప్రభుత్వంలో మొదటి పండుగ ఈ సంక్రాంతి పండుగ ఇక నుండి అర్హులైన ప్రతి మహాలక్ష్మి కళ్ళలో ఆనందం నింపేందుకు ప్రభుత్వం మహాలక్ష్మి పథకం తీసుకువచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమానికి జ్యోతిబసు, కొర్లకుంట్ల అనిల్ అధ్యక్షత వహించగా నాయకులు 2వ వార్డు మెంబర్



రమాదేవి, కొంగ్రపాటి కృష్ణమూర్తి, చాగంటి వెంకటేశ్వర్లు, భూక్యా వాల్యా, నూనావత్ గన్యా, దేగటి గోపాల్, భూక్యా గణేష్, గుగులోత్ వీరన్న, భూక్యా సాగర్, రేపాకుల రవి, అనసూరి సత్యనారాయణ, తాటుకూరి చింటూ తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ సభ్యులు, బంధువులతో పంట పొలంలో విందు

## మానవ సంబంధాలు మంట కలుస్తున్న తరుణంలో...- ఆదర్శంగా మారిన దగ్గుల కుటుంబం







*తల్లాడ, జనవరి 16, ప్రభాతవార్త*

రాను రాను మానవ సంబంధాలు ఆర్థిక సంబంధాలుగా మారి కుటుంబాల మధ్య చిచ్చు రేపుతుండగా మరో వైపు ఫ్యాషన్ ప్రపంచంలో పండుగల యొక్క విశిష్టత నేటి యువతకు తెలియకపోవడం, సాంస్కృతీ సాంప్రదాయాలు కనుమరుగవుతున్న తరుణంలో తల్లాడకు చెందిన ఓ రైతు పండుగ కోసం వచ్చిన బంధువులు, కుటుంబ సభ్యులతో కలిసి తన జీవనాధారంగా నమ్ముకున్న మిర్చి తోటలో ఆత్మీయ సమ్మేళనంతో పాటు విందు ఏర్పాటు చేసి, ఆశ్చర్యానికి గురిచేశారు. తల్లాడకు చెందిన దగ్గుల శ్రీనివాసరెడ్డి రాజకీయాల్లో ఉంటూనే మొదటి నుంచి వ్యవసాయాన్నే నమ్ముకున్నారు. సాధారణంగా గ్రామీణ ప్రాంతాలతో పాటు పట్టణంలో విందులు, వినోదాలు చేయాలంటే విలాసవంతమైన మండపాల్లో చేయటం సహజం. శ్రీనివాసరెడ్డికి ఇద్దరు కుమారులతో పాటు, నర్సి రెడ్డి,అప్పిరెడ్డి, శివారెడ్డి సోదరుల కుటుంబ సభ్యులు వేరే రాష్ట్రాల్లో స్థిరపడగా వారి సంక్రాంతి పండుగకు తల్లాడకు వచ్చి సరదాగా కోడిపందాలకు వెళ్ళేందుకు సిద్ధమవుతుండగా శ్రీనివాసరెడ్డి కుమారులు, వారి పెద్ద నాన్నలు, పెద్దమ్మలతో పాటు సమీప బంధువులు, కొంత మంది రాజకీయ నాయకులు, జర్నలిస్టులను కూడా ఆహ్వానించి విందు ఏర్పాటు చేశారు. తాను ఆరుగాలం కష్టపడే మిర్చి తోటలోనే విందు ఏర్పాటు చేసి, పెద్దలను గౌరవించిన తీరు కోడిపందాలకు వెళ్ళకుండా సామూహికంగా విందు అనంతరం దేవాలయాలకు వెళ్ళిన తీరు భవిష్యత్ తరాలకు వెళ్ళేల చేయడంలో దగ్గుల వారి కుటుంబం ఆదర్శప్రాయం అవుతుందనటంలో ఏ మాత్రం సందేహం లేదు.

# ముగ్గుల పోటీలకు మంచి స్పందన





*తల్లాడ, జనవరి 16, ప్రభాతవార్త*

మండల పరిధిలోని అంజనాపురం గ్రామంలో మంగళవారం నిర్వహించిన ముగ్గుల పోటీలకు మంచి స్పందన లభించింది. మహిళలు పెద్ద సంఖ్యలో ముగ్గుల పోటీలకు హాజరు కాగా, విజేతలకు సర్పంచ్ కొమ్మినేని విద్యాసాగర్, ఎంపిటిసి కొమ్మినేని ప్రభాకర్‌రావులు బహుమతులు అందజేశారు. న్యాయ నిర్ణేతగా రైతు సంఘం మండల నాయకురాలు, ఐద్వా మహిళా సంఘం మండల కార్యదర్శి శీలం ఫకీరమ్మ వ్యవహరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ అంటేనే ప్రాంగణాలను ముగ్గులతో అలంకరించడం అని, రంగు రంగుల ముగ్గులతో మహిళలు పోటీలలో పాల్గొనడం అభినందనీయం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పులి కృష్ణయ్య, గురిజాల వెంకటయ్య, గురిజాల రామారావు, బండారుపల్లి రాము, సాయినేని ప్రకాశరావు, అనుమోలు రాంబాబు, గోపాలరావు, కేతినేని చలమయ్య, కొమ్మినేని రమేష్, నల్లగొర్ల కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నాళ్ళకు.. ఎన్నేళ్ళకు కలిశాం...

### - 17 ఏళ్ళ తరువాత కలుసుకున్న పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



*తల్లాడ, జనవరి 16, ప్రభాతవార్త*

ఎన్నాళ్ళకు.. ఎన్నేళ్ళకు కలిశాం... అంటూ 2005-06 విద్యా సంవత్సరంలో తల్లాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు మంగళవారం ఆ పాఠశాలలో అపూర్వ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా తమ పాత జ్ఞాపకాలను నెమరవేసుకుని, తమ చిన్న నాటి జ్ఞాపకాలను పంచుకున్నారు. ఆనాటి గురువులు శివరామకృష్ణ, రామారావు, అక్బర్, కాళేశ్వరరావు, రమణలను శాలువాలు పూలమాలలతో సన్మానించి, సత్కరించారు. అనంతరం సహపంక్తి భోజనాలు చేసి, ఉల్లాసంగా ఉత్సాహంగా గడిపారు. ఈ సందర్భంగా ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు గొల్లమందల నాగబాబు, అప్పారావు, మురళి, సురేష్, నరేష్, కామేశ్వరి, అనూష, నాగమణి, శంకర్, నాగరాజు, బాలకృష్ణ, సురేష్, శైలజ, తిరుపతమ్మ, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ క్రీస్టియన్ కౌన్సిల్ ఆత్మీయ సమ్మేళనం





*కల్లూరు, జనవరి 16, ప్రభాతవార్త*

తెలంగాణ క్రీస్టియన్ కౌన్సిల్ ఆత్మీయ సమ్మేళనం మంగళవారం కల్లూరులోని యూఈఎం చర్చిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ క్రీస్టియన్ కౌన్సిల్ వ్యవస్థాపక అధ్యక్షులు బిషప్ ఎండి. సుదర్శన్ హాజరై మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దేవుని బాటలో నడిచినట్లైతే ఆధ్యాత్మికంగా అభివృద్ధి పొందుతూ కుటుంబాలు ఆర్థికంగా బలపడతాయని నొచించారు. దేవుని వాక్కు వెదజల్లేందుకు ప్రతి సేవకులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆనందరావు, నిరీక్షణరావు, జాన్ వెస్లీ, కరుణమ్మ, ఇశ్రాయేలు, వేణుబాబు తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లి వార్త

## క్యాలెండర్ ఆవిష్కరణ

*తల్లాడ, జనవరి 16, గ*

మండల పరిధిలోని అన్నారుగూడెంకు చెందిన దాసరి పద్మ స్మారక యువజన సాంస్కృతిక సమాఖ్య మరియు దాసరి మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన 2024 క్యాలెండర్‌ను సినీ దర్శకుడు రేలంగి నరసింహారావు సోమవారం ఆవిష్కరించారు. దాసరి నారాయణరావు - పద్మ దంపతుల జ్ఞాపకార్థం రూపొందించిన క్యాలెండర్‌ను మేనేజింగ్ ట్రస్టీ రఘునాథబాబుతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జి. నరేష్, అజయ్‌కుమార్, ఎస్. శ్రీనివాస్ పాల్గొన్నారు.

## బోడిమల్లెలో ముగ్గుల పోటీలు



*కల్లూరు, జనవరి 16, ప్రభాతవార్త*

మండల పరిధిలోని గోపాలదేవబోయినపల్లి (బోడిమల్లె) గ్రామంలో గల ప్రాథమిక పాఠశాల ఆవరణలో కీ.శే. సంగం శంభయ్య, తిరుపతమ్మల జ్ఞాపకార్థం సంఘం మల్లయ్య, సత్తుపల్లి మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ లయన్ వెంకట పుల్లయ్య ఆధ్వర్యంలో మంగళవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. న్యాయ నిర్ణేతలుగా టీచర్ శిరీష, నాగమణిలు వ్యవహరించగా, విజేతలకు గ్రామపంచాయితీ వార్డు సభ్యులు బాణోత్ భద్రు, అజ్మీర రాజు మరియు గ్రామ పెద్దల చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో మిట్టపల్లి రాఘవరావు, సంగం రామకృష్ణ, మిట్టపల్లి వెంకటేశ్వరరావు, శీలం వీరభద్రారెడ్డి, స్వామిరెడ్డి, రఘురాం, సంగం దమయంతి, సంగం నవీన్, సుమిత్ర, బుడేన్ సాహెబ్, ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి మన జీవితాలలో కొత్త వెలుగులు తేవాలి



*కల్లూరు, జనవరి 16, ప్రభాతవార్త*

పుష్య మాసంలో సూర్యుడు మకరరాశిలోకి ప్రవేశించే పుణ్యదినం, మంచి అభ్యుదయాన్ని ఇచ్చే రోజైన ఈ సంక్రాంతి పర్వదినాలు మీ/మన జీవితాలలో కొత్త వెలుగులు తేవాలని కోరుకుంటున్నట్లు మండల ప్రజలకు, నాయకులు, అన్ని వర్గాల ప్రజలకు వార్త విలేకరి కాకిత రామారావు ఆకాంక్షించారు. మన తెలుగు వారి ఇళ్ళ లోగిళ్ళు, రంగు రంగుల ముగ్గులతో, అందమైన గొబ్బెమ్మలతో, ఆనంద నిలయాలుగా మారి, అందరూ నిత్యం సుఖసంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

# ప్రజలు ప్రధాని నరేంద్రమోడిని మరొకసారి ఆశీర్వదించండి

-పిఎం మోడి దేశాన్ని అత్యుత్తమ స్దానంలో ఉంచుతారు-కేంద్ర సహకారశాఖ మంత్రి బి.ఎల్.వర్మ వెల్లడి

-బోదులబండలో కేంద్ర మంత్రి బి.ఎల్.వర్మకు ఘనంగా స్వాగతం






*నేలకొండపల్లి, జనవరి 16 ప్రభాతవార్త:*

ప్రజలు అందరు మరొకసారి ప్రధానమంత్రి నరేంద్రమోడిని ఆశీర్వదిస్తే దేశాన్ని అత్యుత్తమ స్దానంలో ఉంచుతారని ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి, కేంద్ర సహకారశాఖ మంత్రి బి.ఎల్.వర్మ వెల్లడించారు. దేశాన్ని అన్ని రంగాలలో ప్రధానమంత్రి నరేంద్రమోడి అభివృద్ధి చేస్తున్నారని ఆయన చెప్పారు. వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమంలో భాగంగా మంగళవారం బోదులబండ గ్రామంను ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి, కేంద్ర సహకారశాఖ మంత్రి బి.ఎల్.వర్మ సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బి.ఎల్.వర్మకు బిజేపి పార్టీ ఆధ్వర్యంలో ఆపార్టీ శ్రేణులు, మహిళలు కోలాటాలతో, పూలు జల్లుతూ ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం జరిగిన సభలో కేంద్ర సహకారశాఖ మంత్రి బి.ఎల్.వర్మ మాట్లాడుతూ కేంద్రంలోని ప్రధానమంత్రి నరేంద్రమోడి బిజేపి ప్రభుత్వం రైతులు, మహిళలు, పేద ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం పని చేస్తోందని ఆయన చెప్పారు. చేతి వృత్తిదారుల కోసం ప్రధాన మంత్రి నరేంద్రమోడి విశ్వకర్మ యోజన పథకంను అమలు చేస్తున్నారని ఆయన చెప్పారు. కేంద్ర ప్రభుత్వం రూ.లక్ష కోట్ల నిధులతో కిసాన్ సమ్మద్ నిధిని ఏర్పాటు చేసి రైతుల ఖాతాలో రూ.2వేలు జమ చేస్తోందని ఆయన చెప్పారు. పేదలకు ఇళ్ళు, గ్యాస్ సిలెండర్లు, ప్రతి ఇంటికి మంచి నీరు అందిస్తోందని ఆయన చెప్పారు. దేశ ప్రజలు ఎన్నో ఏళ్ళుగా ఎదురు చూస్తున్న అయోధ్య భవ్య రామమందిరం త్వరలో ప్రారంభం కాబోతుందని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా అయిదుగురు మహిళలకు ఫ్రీ గ్యాస్ కనక్షన్‌లను కేంద్ర సహకారశాఖ మంత్రి బి.ఎల్.వర్మ పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ఎంపిపి వజ్జ రమ్య, బోదులబండ గ్రామ సర్పంచ్ అనగాని అనిత, ఎంపిటిసి మెంబర్ కట్టెకోల సుధాకర్, బిజేపి కిసాన్ మోర్చ రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి, బిజేపి జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ, బిజేపి యువమోర్చ జిల్లా అధ్యక్షుడు అనంతు ఉపేందర్‌గౌడ్, నేలకొండపల్లి మండల బిజేపి అధ్యక్షుడు మన్నె కృష్ణారావు, బిజేపి మైనార్టీ మోర్చ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు ఎస్‌కే.షరీఫుద్దీన్, బిజేపి రాష్ట్ర, జిల్లా నాయకులు తక్కెళ్ళపల్లి నరేంద్ర, డి.సత్యనారాయణ, కోటి హనుమంతరావు, మండల బిజేపి ప్రధాన కార్యదర్శులు సూరేపల్లి జ్ఞానరత్నం, పాగర్తి సుధాకర్, బిజేపి మైనార్టీ మోర్చ మండల అధ్యక్షుడు సయ్యద్ మోహినుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.




## 17న అంబేద్కర్ కాంస్య విగ్రహం ఆవిష్కరణ

*నేలకొండపల్లి, జనవరి 16 ప్రభాతవార్త:*



ఈ నెల 17వ తేదీ సాయంత్రం 6గంటలకు ముజ్జుగూడెం గ్రామం నందు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహంను ముఖ్యఅతిధి, పాలేరు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందరరెడ్డి ఆవిష్కరిస్తారని నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు, ముజ్జుగూడెం గ్రామ సర్పంచ్ ఉన్నం బ్రహ్మయ్య వెల్లడించారు. మంగళవారం నేలకొండపల్లిలో స్దానిక విలేకరులతో ఉన్నం బ్రహ్మయ్య మాట్లాడుతూ దేశానికి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చేసిన సేవలను ఆయన ఘనంగా కొనియాడారు. ఈ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో అంబేద్కర్ అభిమానులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## మహిళలు పోటీతత్వంను పెంపొందించుకోవాలి

## అన్ని రంగాల్లో రాణించి ముందుకు సాగాలి



*కామేపల్లి, జనవరి 16 ప్రభాతవార్త:*

మహిళలు పోటీతత్వంను పెంపొందించుకోవాలని తద్వారా అన్ని రంగాల్లో రాణించి ముందుకు సాగాలని ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ గుగులోత్ రమేష్ పిలుపు నిచ్చారు.కామేపల్లి మండలం నెమలిపురితండాలో సంక్రాంతి పండుగ సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించారు.పోటీల ప్రారంభ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ దంపతులు గుగులోత్ రమేష్, రేణుకలు హాజరై మహిళలను ఉద్దేశించి ప్రసంగించారు.అనంతరం ముగ్గుల పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులను వారు అందజేశారు.బీట్ ఆఫీసర్ దంపతులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి విజేతలకు బహుమతులను అందించటం అభినందనీయమని గ్రామస్తులు, మహిళలు, విజేతలు, యువజనులు ఈ సందర్భంగా అన్నారు.

# మకరజ్యోతి దర్శనాన్ని తిలకించిన అయ్యప్ప భక్తులు

## సాంప్రదాయబద్ధంగా జ్యోతి ప్రజ్వలన

*కామేపల్లి, జనవరి 16 ప్రభాతవార్త:*





కామేపల్లి అయ్యప్ప భక్త మండలి ఆధ్వర్యంలో మకర సంక్రాంతి సందర్భంగా కేరళలోని అయ్యప్ప స్వామి దివ్య మకర జ్యోతి దర్శనం సందర్భంగా మండల కేంద్రంలో కన్నమాల రాంబాబుస్వామి, దుంపటి ఉపేందర్ స్వామిలు అయ్యప్ప స్వామి జ్యోతి ప్రజ్వలన చేశారు.గ్రామస్తులు,కామేపల్లి అయ్యప్ప భక్త మండలి పీఠం వారు,తిరుపతమ్మ మాల ధరించిన స్వాములు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి తీర్థప్రసాదాలను స్వీకరించారు.అయ్యప్ప స్వామి మకరజ్యోతి దర్శనాన్ని భాగం రామారావు స్వామి, కన్నమాల రాంబాబు స్వామి, కన్నమాల వెంకటేశ్వర స్వామి, తంగేళ్ళపల్లి తిరుపతయ్య స్వామి, దుంపటి ఉపేందర్, కాశిబోయిన నవీన్, అమరబోయిన సతీష్, గుగ్గిళ్ళ నిఖిల్, ఊట్కూరు ఉపేందర్ స్వామి, సామ్య స్వామి, కొత్రతండా రమేష్‌స్వామి, రామకృష్ణ, ఊట్కూరుకు చెందిన పాపారావు స్వామి, గొట్టం మురళి స్వామిల ఆధ్వర్యంలో అయ్యప్పస్వామి మకరజ్యోతి కార్యక్రమంను కన్నుల పండుగ ఏర్పాటు చేశారు.జ్యోతి దర్శనం అనంతరం భక్తులకు, స్వాములకు,గ్రామ ప్రజలకు స్వామివారి తీర్థప్రసాదలు అందజేశారు.

# ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి...

## ఏపీజీవీబీ క్షేత్రాధికారి పి.కృష్ణప్రసాద్

*కామేపల్లి, జనవరి 16 ప్రభాతవార్త:*





కామేపల్లి గ్రామ పంచాయితీ కార్యాలయం ఆవరణంలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమంను మంగళవారం నిర్వహించారు.కేంద్రప్రభుత్వ పథకాలు,కల్పించిన మౌలిక సదుపాయాలు, రైతు సంక్షేమ పథకాలు, ఆయుష్మాన్ భారత్ పథకం, ఆరోగ్య సంరక్షణ, సాంఘిక సంక్షేమ పథకాలు, పీఎంజెజెఆర్‌వై, పీఎంజెఆర్‌వై, ఏపీవై, పీఎం కిసాన్ సామాన్ నిధి, బ్యాంకుల ద్వారా అందిస్తున్న సేవలు, వ్యవసాయ రంగంలో నానో టెక్నాలజీతో పనిచేసే డోన్ స్ప్రేయర్ల వినియోగం ఆవశ్యకతను ఈ సందర్భంగా డోన్ డెమో ద్వారా రైతులకు వివరించి చైతన్య పరచడం జరిగింది.ఈ కార్యక్రమంలో సర్పంచ్ అజ్మీర అర్జున్, ఉప సర్పంచ్ రాయల లక్ష్మణరావు, కామేపల్లి ఏపీజీవీబీ క్షేత్రాధికారి,నోడల్ ఆఫీసర్ పి.కృష్ణప్రసాద్,పంచాయితీ కార్యదర్శి పెండ్ర అనిల్‌కుమార్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వి.లలితమ్మ, పల్లె దవాఖాన డాక్టర్, హెల్త్ సూపర్‌వైజర్ ఎం.రాజు, ఏఎన్ఎం ఉష, హెల్త్ అసిస్టెంట్ గోవింద తిరుమలయ్య, ఏపీజీవీబీ బ్యాంకుకు చెందిన ఎస్.వెంకటేశ్వర్‌రెడ్డి, అంగన్వాడీ టీచర్లు,ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది, పంచాయితీ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొని కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రదర్శించిన డెమోను తిలకించారు.అందుకు సంబంధించిన ప్రచార పోస్టర్లు ఆవిష్కరించారు.తొలుత ప్రతిజ్ఞ కూడా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ సామాజికవేత్త, జాతీయ ఉత్తమ అవార్డు గ్రహిత చిలుముల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన సర్పంచ్

*కామేపల్లి, జనవరి 16 ప్రభాతవార్త:*

ముచ్చర్ల సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ మంగళవారం జరిగిన వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం మార్కెట్ డైరెక్టర్ జాటోత్ సూర్య తన కుటుంబ సభ్యులతో వధూవరులను దీవించారు.

## సమసమాజ స్థాపనే ధ్యేయంగా ఉద్యమించాలి

*గార్ల, జనవరి16 ప్రభాతవార్త:*

మనువాదానికి వ్యతిరేకంగా ఉద్యమించడమే లక్ష్యంగా ఉద్యమించిన జార్జిరెడ్డి కలలు కన్నా సమసమాజ దిశగా, శాస్త్రీయ విద్యావిధానమే ధ్యేయంగా ఉద్యమించాలని పిడిఎస్‌యు మండల ప్రదానకార్యదర్శి మునగాల మహేష్ కుమార్ పిలుపునిచ్చారు. జార్జిరెడ్డి 77వ జయంతి సందర్బంగా మద్దివంచ గ్రామంలో పిడిఎస్‌యు ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు దేశంలో నేడు కొనసాగుతున్న అసమానతలపై మతం ముసుగులో జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా మూఢవిశ్వాసాలకు వ్యతిరేకంగా జార్జిరెడ్డి స్పూర్తితో ఉద్యమించాలని కోరారు. ఈకార్యక్రమంలో మండల, గ్రామ నాయకులు కె.పవన్, ప్రసాద్, వినయ్, పృద్విరాజ్, సతీష్, శ్రీను, వినయ్, సాయికుమార్, తదితరులున్నారు.

# రామనామంతో మారుమోగిన భద్రాద్రి

**-నేత్రానంద పర్వంగా రామయ్య కళ్యాణం**

**-అధిక సంఖ్యలో వీక్షించిన భక్తజనం**



భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త : భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని దర్శించుకునేందుకు మంగళవారం భక్తులు పోటెత్తారు. మంగళవారం కనుక పర్వదినాన్ని పురస్కరించుకుని, సెలవుదినం కావడంతో అనేక మంది భక్తులు శ్రీసీతారామలక్ష్మణుల దర్శనానికై భద్రాచలం విచ్చేసారు. వీరి రాకతో భద్రాద్రి పురవీధులంతా రామనామంతో మారుమ్రోగింది. కాగా అర్చక స్వాములు ఉదయం నుండే శ్రీసీతారాములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకస్వాములు వేకువ జాముననే దేవస్థానానికి చేరుకుని శ్రీస్వామి వారి ఆలయ తలుపులు తెరిచి సుప్రభాత సేవ, విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవచనం తంతును నిర్వహించారు. ముందుగా పవిత్ర గౌతమీ నది నుండి మేళతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ తీర్థపు బిందెలో జలాలను తీసుకుని వచ్చి శ్రీస్వామి వార్ల మూలవరులను శుభ్రపరిచారు. ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను భక్తుల జయ జయ ధ్వానాల నడుమ బేడా మండపానికి తీసుకుని వచ్చారు. అర్చకస్వాములు కళ్యాణ తంతు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా అర్చక స్వాములు భద్రాచల శ్రీసీతారామచంద్రస్వామి వారి జీవిత చరిత్రను, క్షేత్ర మహత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణం జరుగుతున్నంత సేపు భక్తజనులంతా కళ్ళార్పకుండా చూస్తూ తరలించారు. కళ్యాణంలో పాల్గొన్న వారికి దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

**-భక్తులతో కిక్కిరిసిన భద్రాచలం**



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి ఆదివారం అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. అనేక మంది భక్తులు ఉదయం శ్రీస్వామి వారి సన్నిధిలో సుప్రభాత సేవ, అంతరాలయంలో అర్చన, శ్రీస్వామి వారి కళ్యాణ పాదములకు అభిషేకం (భద్రుని కోవెలలో), శ్రీ ఆంజనేయస్వామి వారికి అభిషేకం, దేవస్థానం ఆవరణంలోని శ్రీఆంజనేయ స్వామి వారి ఆలయం వద్ద శ్రీరామ రక్షా పూజ, సాయంత్రం పవళింపు సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అదేవిధంగా దేవస్థానం ప్రాంగణంలోని అనుబంధ ఆలయమైన శ్రీలక్ష్మీతాయారమ్మ వారిని భక్తులు దర్శించుకున్నారు. వీరి రాకతో భద్రాద్రి శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం పరిసర ప్రాంగణం, పురవీధులు శ్రీరామ .. జయ రామ .. జయజయ రామ .. అనే నామస్మరణతో మారుమ్రోగాయి. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా భక్తులందరూ కూడా శ్రీస్వామి వారిని కన్నులారా దర్శించుకునేందుకు దేవస్థాన అధికారులు, సిబ్బంది ప్రత్యేక ఏర్పాట్లను నిర్వహించారు. ఈ ఏర్పాట్లను కార్యనిర్వహణాధికారి (ఈవో) ఆర్.రమాదేవీ పర్యవేక్షించారు. అధికారులందరూ భక్తుల భద్రత దృష్ట్యా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండేలా శ్రీస్వామి వారి అంతరాలయంలో ఉండి సిబ్బందికి పలు సూచనలు చేశారు. కార్యనిర్వహణాధికారి ఆర్.రమాదేవీ భక్తులందరికి సులువుగా దర్శనం కలిగేలా చర్యలు తీసుకోవడం పట్ల భక్తజనం హర్షం వ్యక్తం చేశారు. సుదూర ప్రాంతాల నుండి వాహనాలలో వచ్చే భక్తుల సౌకర్యార్థం ట్రాఫిక్ సిబ్బంది ప్రత్యేక పార్కింగ్ స్థలాన్ని ఏర్పాటు చేశారు. వాహనదారుల వలన పాదచారులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా పటిష్ట చర్యలు చేపట్టారు.



## రాముల వారి దేవస్థానం నుండి తలంబ్రాలు తీసుకెళ్ళిన కేంద్ర మంత్రి బీ.ఎల్.వర్మ

భద్రాచలం కల్చరల్, ప్రభాతవార్త : భారతదేశ ఈశాన్య ప్రాంత అభివృద్ధి, సహకార శాఖ సహాయ మంత్రి బీ.ఎల్.వర్మ మంగళవారం భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం వద్ద నుండి తలంబ్రాలను రాముల వారి సన్నిధిలో ప్రత్యేక పూజలు జరిపి అయోధ్యకు తీసుకుని వెళ్ళారు. మంగళవారం ఉదయం దేవస్థానం ఆవరణంకు చేరుకున్న ఆయనకు దేవస్థాన అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. మంత్రి బీ.ఎల్.వర్మ శ్రీరామాంజనేయుల విగ్రహాన్ని చేత పట్టుకుని మేళతాళాల నడుమ అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించారు. బీజేపీ నేతలు వెండి కలశంలోని తలంబ్రాలను శిరస్సుపై పెట్టుకుని ప్రదక్షణలో పాల్గొన్నారు. అంతరాలయంలో ప్రత్యేక పూజలు జరిపారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు భద్రాచల శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థాన ప్రాశస్త్యాన్ని వివరించారు. అనంతరం దేవస్థానం ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు. మంత్రికి దేవస్థాన అధికారులు శ్రావణ్‌కుమార్, భవాని రామకృష్ణ, సాయిబాబాలు స్వాగతం పలకగా .. దేవస్థాన స్థానాచార్యులు స్థలశాయి, ప్రధానార్చకుడు కోటి రామస్వరూప్‌లు శాలువాలతో సత్కరించి వేదాశీర్వచనం అందజేశారు. మంత్రి వెంట బీజేపీ జిల్లా అధ్యక్షుడు రంగా కిరణ్, బీజేపీ రాష్ట్ర నాయకుడు కుంజా ధర్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి యెర్రం రాజు బెహరా, భద్రాచలం మండల అధ్యక్షుడు ములిశెట్టి రామ్మోహన్‌రావు, నాయకులు నాగబాబు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## అమెరికాలో ఘనంగా ఆట బాలోత్సవం



భద్రాచలం, ప్రభాతవార్త: బెక్కంటి శ్రీనివాస్ చారిటబుల్ ట్రస్ట్, అవార్డ్ టీచర్స్ అసోసియేషన్ ఇండియా వారి ఆధ్వర్యంలో అమెరికాలోని మిష్ గన్ రాష్ట్రం షామింట్ టన్ సిటీలోని భక్త హనుమాన్ ప్రాంగణంలోని శివాలయం బేస్మెంట్‌లో సోమవారం ఘనంగా ఆట బాలోత్సవం జరిగింది. ఆట బాలోత్సవానికి వేలదిమంది పిల్లలు, తల్లిదండ్రులు హాజరై విజయవంతం చేశారు. ప్రారంభ వేడుక సమావేశంలో దేవాలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ సుబ్బి మాట్లాడుతూ.. తమ దేవాలయంలో జరగటం తమకు ఎంతో ఆనందంగా ఉందని, ప్రతి సంవత్సరం సంక్రాంతి సంబరాలలో ఆట బాలోత్సవాన్ని నిర్వహించాలని ఆట యూఎస్ఏ కోఆర్డినేటర్ సౌజన్యకు విజ్ఞప్తి చేశారు. ట్రస్ట్ బోర్డు డైరెక్టర్ వెంకట్ మాట్లాడుతూ.. బాలోత్సవంలో పాల్గొనటం తమ బాల్యాన్ని గుర్తి చేసిందని, ఇటువంటి ఉత్సవాలను తమ బాల్యాన్ని గుర్తి చేసిందని, ఇటువంటి ఉత్సవాలను నిర్వహించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. ఆట వ్యవస్థాపక అధ్యక్షులు బెక్కంటి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ.. ఆట బాలోత్సవం అమెరికాలో నిర్వహించటం ఇండియాలోని ఉత్తమ ఉపాధ్యాయుల కీర్తి ప్రతిష్టలు అంతర్జాతీయ స్థాయిలో వ్యాప్తి చెందాయని, దీనికి సహకరించిన దేవాలయ ట్రస్ట్ కమిటీ సభ్యులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఆట అమెరికా కోఆర్డినేటర్ సీతారాం సౌజన్య మాట్లాడుతూ.. ఆటతో కలిసి పని చేయటం తనకి ఎంతో ఆనందం కలిగించిందని భవిష్యత్తులో కూడా అమెరికాలో ఆట నిర్వహించే కార్యక్రమాలను బెక్కంటి శ్రీనివాసరావు సూచన మేరకు నిర్వహించటానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని సభాముఖంగా హామీ ఇచ్చారు. బెక్కంటి శ్రీనివాస్ చారిటబుల్ ట్రస్ట్ కోశాధికారి ఉషారాణి మాట్లాడుతూ.. ఆట బాలోత్సవం అమెరికాలోని నిర్వహించడం ఊహించని పరిణామమని, దీనికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వందలాది మంది పిల్లలతో పాటు తల్లిదండ్రులు దేవాలయ ట్రస్ట్ బోర్డు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా సంక్రాంతి సంబురాలు

**- అంబరాన్నంటిన వేడుకలు**

**- ముత్యాల ముగ్గులతో మురిసిన వాకిళ్లు**

**- డూడూ బసవన్నలు, హరిదాసుల సందడి**

కొత్తగూడెం, జనవరి 16 – ప్రభాతవార్త: సంక్రాంతి పండుగ సంబురాలు అంబరాన్నంటాయి. ఊరూవాడా... పిల్లాజల్లా... అందరూ కలిసి సంతోషంగా జరుపుకున్నారు. మహిళలు.. యువతులు ముత్యాల ముగ్గులు వేయడంతో వాకిళ్లన్నీ మురిశాయి... పండుగ వాతావరణం అంతా పట్టణ ప్రాంతాల కంటే పల్లె ప్రాంతాల్లోనే ఎక్కువగా కనిపించింది. ముందు రోజు భోగి... రెండోరోజు సంక్రాంతి.. మూడో రోజు కనుమ... ఇలా మూడు రోజులుగా బంధుమిత్ర సపరివార సమేతంగా ప్రజలు తమ ఇళ్లల్లో ఆనందోత్సాహాల నడుమ పండుగ చేసుకున్నారు. సంక్రాంతి సందర్భంగా చేసిన పిండివంటల ఘుమఘుమల అందరి మనస్సులను దోచుకున్నాయి. డూడూ బసవన్నలు, హరిదాసుల రాకతో సందడి మరింత పెరిగింది. డూడూ బసవన్నలు ముందుకు వచ్చి నాట్యమాడి ఆశీర్వదించడం, పిల్లలు, పెద్దలు అందరు దగ్గరకు వెళ్లి బసవన్నకు తినుబండారాలు ఇచ్చి వారి దోసిళ్లతో తమ ఇంటి నుంచి ధాన్యాన్ని అందించడం, హరిదాసు కీర్తనలు, ఇలా అన్ని విధాలుగా ప్రజలు సంబురాల సంక్రాంతిని అంబరాన్నంటే





విధంగా జరుపుకున్నారు.

**- ముత్యాల ముగ్గులతో మురిసిన వాకిళ్ళు...**

పండుగ ఏదైనా కానీ మహిళలు తమ ప్రతిభతో రంగురంగుల ముగ్గులు వేసి వాకిళ్లే వన్నె తెచ్చేలా చేస్తారు... ఇక సంక్రాంతి పండుగ అంటే ప్రత్యేకంగా ముగ్గులు, రంగులు అందులో గొబ్బెమ్మలు... ఇలా తెల్లవారు జాము నుంచే అందరూ తమ వాకిళ్లను కళ్లాపితో అలికి ఆ తర్వాత తమ మనస్సుతో మెదిలే భావాలను ఇలా రంగురంగుల ముగ్గుల రూపంలో ఆవిష్కరించారు. సంక్రాంతి శోభ మొత్తం వాకిళ్లలో ఉన్న ముత్యాల ముగ్గుల్లోనే కనిపిస్తోంది. దీంతో వాడవాడలోని వీధులన్నీ రంగురంగుల ముగ్గులతోనే దర్శనమిస్తున్నాయి. మహిళలు, చిన్నారులు అందమైన ముగ్గులను రకరకాలైన రంగులతో అందంగా తీర్చిదిద్దారు.

**- ఘనంగా సంక్రాంతి సంబురాలు**

సంక్రాంతి సంబురాలు అంబరాన్నంటాయి. పొంగలి, పిండి వంటలతో పితృదేవతల, దేవుళ్ల పూజలు చేశారు. ప్రజలు తమ ఇళ్లలో అరిసెలు, బొబ్బట్లు, జంతికలు, చక్కినాలు, పాలతాలుకలు, సేమియా పాయసం, పరమాన్నం, పులిహోర, గారెలు మొదలైన వంటకాలు చేసి కొత్తనత బట్టలు ధరించుకొని పండుగను ఆస్వాదించారు. గంగిరెద్దుల వారు గంగిరెద్దులను ఇంటింటికీ తిప్పుడూ డోలు, సన్నాయి రాగాలతో అనుగుణంగా వాటిచేత చేయించే నృత్యాలు చూడటానికి చాలా రమణీయంగా ఉన్నాయి. ఆ గంగిరెద్దులకు మనము ఇచ్చే కానుకలను స్వీకరిస్తున్నట్లుగా తలలు ఊపుతూ ధన్యవాదాలు తెవడం, మోకాళ్లపై వంగడం లాంటి విద్యలు చేస్తాయి. హరిలోరంగ హరి అంటూ నడినెత్తిపై నుంచి నాసికా దాకా తిరుమణి పట్టెలతో, కంచు గజ్జెలతో ఘల్లుఘల్లుమనగా చిందులు తొక్కుతూ చేతుల్లో చిరతలు కొడుతూ కోడిగుడ్డు లాంటి బోడితలపై రాగి అక్షయపాత్ర కదలకుండా హరిదాసు ప్రత్యక్షమవడం మహిళలు వారికి బియ్యం, పిండివంటలను దానం చేశారు. అదే విధంగా రైతులు తమ పాడి పశువులను శుభ్రం చేసి వాటికి కుంకుమలు చల్లి పూజలు చేశారు.